www.prajanaava.in
Telugu Daily

# ప్రజానావ

ప్రతి అక్షరం జనం కోసం..

పేజీలు : 08 | వెల : 5.00

Published from: Karimnagar, Circulated to: Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nalgonda, Mahabubnagar, Nizamabad

హైదరాబాద్ | సంపుటి : 2 | సంచిక : 48 | గురువారం | 1 ఆగస్టు 2024



## సింధు, లక్షసేన్ ముందంజ

8 లో..


## జీఎస్టీ వాతలపై గళం విప్పిన గడ్కరీ

- జనరల్, హెల్త్ ఇన్సూరెన్స్‌లపై 18 శాతం జీఎస్టీయా?
- ఇది వ్యక్తి కష్టం, ఆరోగ్యాలపై పన్ను విధించడమే
- వెంటనే దృష్టి సారించాలంటూ నిర్మలా సీతారామన్‌కు లేఖ

2 లో..



రాష్ట్ర బడ్జెట్‌పై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ బడ్జెట్ న్ని వర్గాలను మోసం చేసిందని... వెన్నుపోటు పొడిచిందని.. ఈ ప్రభుత్వాన్ని చీల్చిచెండాడుతా అంటూ కేసీఆర్ హెచ్చరించిన విషయం తెలిసిందే. దీనిపై సిఎం రేవంత్ అసెంబ్లీలో ప్రస్తావించారు. ఎన్నికలై పోయాయి, ప్రతిపక్షంగా వీరీ పాత్ర పోషించండి. కేసీఆర్ చీల్చి చెండాడుతా అంటే.. బుల్లెట్ ప్రూఫ్ జాకెట్ వేసుకుని వచ్చా అంటూ సీఎం సెటైర్ విసిరారు.



### కేటీఆర్ వంద పర్సెంట్ ఆర్టిఫీషియల్

# సున్నా పర్సెంట్ ఇంటెలిజెన్స

## బతుకమ్మ చీరల పేరుతో సూరత్ చీరల్లో కమిషన్
## నిఖత్ జరీన్‌కు ఉద్యోగం అంటూ మోసం చేశారు

- సమగ్ర ప్రణాళికతో హైదరాబాద్ అభివృద్ధి
- స్కిల్ వర్సిటీ.. స్పోర్ట్స్ వర్సిటీల ఏర్పాటు
- యువతను తీర్చిదిద్దేలా ప్రణాళికలు
- ముచ్చర్లను మరో నగరంగా అభివృద్ధి
- ఫార్మా విలేజీలను తీర్చిదిద్దుతాం
- చీల్చి చెండాడుతానంటే బుల్లెట్ ప్రూఫ్ జాకెట్‌తో వచ్చా
- అసెంబ్లీలో కేటీఆర్ వ్యాఖ్యలపై సీఎం రేవంత్ ఘాటు సమాధానం

హైదరాబాద్ బ్యూరో, ప్రజానావ:

తెలంగాణ అసెంబ్లీలో ద్రవ్యవినిమయ బిల్లుపై వాడీ వేడీ చర్చ జరిగింది. అధికార, ప్రతిపక్ష నేతల మధ్య మాటలు తారాస్థాయికి చేరుకున్నాయి. కేటీఆర్‌కు ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్‌లకు పోలిక ఉందని.. కేటీఆర్ వంద పర్సెంట్ ఆర్టిఫీషియల్, సున్నా పర్సెంట్ ఇంటిలిజెన్స్ అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. కేటీఆర్‌కు ఓపిక, సహనం ఉండాలని సలహా ఇచ్చారు. కేటీఆర్‌కు అనుకోకుండా పదవి వచ్చిందని ముఖ్యమంత్రి అన్నారు. సభను తప్పుదోవ పట్టించటానికి కేటీఆర్‌కు ఇచ్చిన సమయాన్ని వినియోగించు కోవడానికి చూస్తున్నారని మండిపడ్డారు. సూచనల రూపంలో మోసాన్ని ప్రజల మెదళ్లలో కుక్కే ప్రయత్నం కేటీఆర్ చేస్తున్నారని మండిపడ్డారు. పదేళ్ల వీరీ పాలనలో వీరీ అనుభవాలు వీరీకు ఉన్నాయి.. ప్రజలకు అనుభవాలు ఉన్నాయి. వీరీ పాలన అనుభవాలతో ప్రజలు మాకు అధికారం ఇచ్చారు అని అన్నారు. పది నెలలు నిండని ప్రభుత్వంపై వందల ఆరోపణలు చేస్తున్నారన్నారు. బతుకమ్మ చీరలు సిరిసిల్ల చేనేత కార్మికులు తయారు

మిగతా 2 లో

## సబితక్కపై అనుచితంగా మాట్లాడలేదు

- నేనెవరి పేర్లు అసెంబ్లీలో ప్రస్తావించలే
- గతంకన్నా మిన్నగా ప్రజాస్వామ్యంగా సమావేశాలు
- మీడియా చిట్‌చాట్‌లో సీఎం రేవంత్ రెడ్డి

2 లో..

## నేను బాగానే చదువుకున్నా..

రెండు డిగ్రీలు చేసి.. ఉద్యోగం కూడా చేశా

సీఎం రేవంత్ రెడ్డి ఏం చదివాడో తెలియదు


చదువులపై కేటీఆర్, రేవంత్ పరస్పర విమర్శలు

3 లో..

## ద్రవ్య వినిమయ బిల్లుకు అసెంబ్లీ ఆమోదం

- సభలో గందరగోళం మధ్యనే బిల్లు పాస్
- అనంతరం సభను నేటికి వాయిదా వేసిన స్పీకర్

2 లో..



## మహిళల భద్రత కోసం వివిధ పథకాలు

రూ.13,412కోట్లు ఖర్చు చేస్తోందన్న కేంద్ర మంత్రి బండి

2 లో..



## యూపీఎస్సీ చైర్‌పర్సన్‌గా ప్రీతి సూదాన్

- నేడు బాధ్యతలు స్వీకరించనున్నట్లు వెల్లడి

2 లో..



## రేవంత్‌కు కేసీఆర్ ఫోబియా

- పదేళ్ల పనుల్లో కేసీఆర్ ఉన్నారు
- ఆయన ఆనవాళ్లను చెరిపేయలేరు
- అసెంబ్లీలో కేటీఆర్ విమర్శలు



హైదరాబాద్ బ్యూరో, ప్రజానావ:

గత పదేండ్లలో ఏం మంచి జరిగిందో చెబుదామంటే రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి కేసీఆర్ ఫోబియా పట్టుకుందని సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ తెలిపారు. మాట్లాడితే కేసీఆర్ ఆనవాళ్లను చెరిపేస్తామని అంటున్నారు. చేరిపేయలేని, తుడిపేయలేని, దాచెయ్యలేని ఆనవాళ్లు కేసీఆర్ ఆనవాళ్లు. ఎలా చెడిపేస్తారు కేసీఆర్ ఆనవాళ్లను అని ప్రశ్నిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ నిప్పులు చెరిగారు. కాళేశ్వరం జలసవ్వడిలో కేసీఆర్.. కాకతీయ చెరువు మత్తడిలో కేసీఆర్.. భగీరథ నల్ల నీళ్లలో కేసీఆర్.. పాలమూరు జలధారల్లో కేసీఆర్.. సీతారామ ఎత్తిపోతల్లో కేసీఆర్.. గురుకుల బడిలో కేసీఆర్.. యాదాద్రి గుడి యశస్సులో కేసీఆర్.. విరజిమ్మే విద్యుత్ వెలుగుల్లో కేసీఆర్.. మెడికల్ కాలేజీల వైద్య విద్య విప్లవంలో కేసీఆర్.. కలెక్టరేట్ భవనాల కాంతుల్లో కేసీఆర్.. కమాండ్ కంట్రోల్ సెంటర్ హైట్స్‌లో కేసీఆర్..

మిగతా 2 లో

## అరచేతిలో స్వర్గం చూపేలా బడ్జెట్

- అనిశ్చితి నుంచి అభివృద్ధి దిశగా పదేళ్ల పాలన
- అప్పులే కాదు.. సంపద సృష్టించి ఇచ్చాం
- కరోనాతో ఇబ్బందిపడ్డ మాట వాస్తవం
- బట్ట కాల్చి మీద వేసేలా కాంగ్రెస్ పాలన
- ద్రవ్య వినిమయ చర్చలో కేటీఆర్

3 లో..

## ఎన్నికలకు ముందు రజనీకాంత్.. తరవాత గజనీకాంత్

- ప్రభుత్వ తీరు అధ్వాన్నంగా ఉందని అసెంబ్లీలో కేటీఆర్ విమర్శలు

3 లో..



## గవర్నర్‌గా జిష్ణుదేవ్ వర్మ ప్రమాణం

### ప్రమాణం చేయించిన చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే

హైదరాబాద్ బ్యూరో, ప్రజానావ:

తెలంగాణ నూతన గవర్నర్‌గా జిష్ణుదేవ్ వర్మ ప్రమాణం చేశారు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే.. ఆయనతో ప్రమాణం చేయించారు. రాజ్‌భవన్‌లో జరిగిన గవర్నర్ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, సీఎస్ శాంతి కుమారి తదితరులు హాజరయ్యారు. ప్రమాణ స్వీకార అనంతరం సిఎం రేవంత్ రెడ్డి పుష్పగుచ్ఛం అందించి అభినందించారు. అనంతరం మంత్రులు, పలువురు నేతలు అభినందనలు తెలిపారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కూడా పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందించారు. తరవాత గవర్నర్‌తో సిఎం, మంత్రులు గ్రూప్ ఫోటో దిగారు. ఆ తదుపరి హై టీలో విఐపిలు పాల్గొన్నారు. తెలంగాణ భాజపా నేత ఇంద్రసేనారెడ్డి త్రిపుర గవర్నర్‌గా నియమితులుకాగా, ఆ రాష్ట్రానికి చెందిన నాయకుడు తెలంగాణ గవర్నర్‌గా రావడం విశేషం.



## వయనాడ్ విపత్తుపై ముందస్తు హెచ్చరిక

రాజ్యసభలో అమిత్ షా ప్రకటన

2 లో..

## తెలంగాణలో రైతు రుణ మాఫీ

హర్షం వ్యక్తం చేస్తూ రాహుల్ పోస్ట్



2 లో..



## కవిత కస్టడీ 13 వరకు పొడిగింపు

**న్యూఢిల్లీ :** ఎక్సైజ్ కుంభకోణానికి సంబంధించిన మనీ లాండరింగ్ కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా జుడిషియల్ కస్టడీని ఆగస్టు 13 వరకు ఢిల్లీ కోర్టు పొడిగించింది. బిఆర్ఎస్ ఎంఎల్‌సి కె కవిత కస్టడీని కూడా ప్రత్యేక న్యాయామూర్తి కావేరీ బవేజా ఆగస్టు 13 వరకు పొడిగిస్తూ బుధవారం ఆదేశాలు జారీచేశారు. ఇదే కుంభకోణానికి సంబంధించి సిబిఐ నమోదు చేసిన అవినీతి కేసులో సిసోడియా, కవితల జుడిషియల్ కస్టడీని ఆగస్టు 9 వరకు కోర్టు పొడిగించింది. ఇది వరకు విధించిన జుడిషియల్ కస్టడీ గడువు ముగియడంతో నిందితులను బుధవారం కోర్టులో హాజరుపరిచారు.

# ద్రవ్య వినిమయ బిల్లుకు అసెంబ్లీ ఆమోదం

- సభలో గందరగోళం మధ్యనే బిల్లు పాస్
- అనంతరం సభను నేటికి వాయిదా వేసిన స్పీకర్

**హైదరాబాద్, ప్రజానావ:** తెలంగాణ అసెంబ్లీ ద్రవ్యవినిమియ బిల్లుకు ఆమోదం తెలిపింది. వాదాపవాదాలు, చర్చలు, ఉప చర్చల అనంతరం సభ బిల్లను ఆమోదించింది. తొలుత బిల్లను డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క ప్రవేశ పెట్టగా, కెటిఆర్ దీనిపై చర్చ ప్రారంభించారు. తదనంతరం చర్చ పక్కదోవ పట్టి ఉపచర్చలకు దారితీసింది. ఓ దశలో సభలో గందరగోళం ఏర్పడిరది. బిఆర్ఎస్ సభ్యులు వెల్‌లో ఆందోళనకు దిగారు. ఈ క్రమంలో సభ ఆర్డర్‌లో తేవడానికి స్పీకర్ చేసిన యత్నాలు ఫలించలేదు. ఈ క్రమంలో భట్టి బిల్లను ఆమోదించాల్సిందిగా కోరాగా సభ ఆమోదించిన తరవాత శాసనసభ గురువారం నాటికి వాయిదా పడిరది. ద్రవ్య వినిమయ బిల్లుకు ఆమోదం తెలిపిన అనంతరం గురువారం ఉదయం 10 గంటలకు తిరిగి సమావేశం అయ్యేందుకు సభను వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రకటించారు. బుధవారం ఉదయం 10 గంటలకు సభ ప్రారంభం కాగా, ద్రవ్య వినిమయ బిల్లుపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ చర్చ ప్రారంభించారు. గత ప్రభుత్వం చేసిన మంచి పనులను మరోసారి గుర్తు చేస్తూ, ఈ ప్రభుత్వం చేస్తున్న తప్పిదాలను ఎత్తిచూపుతూ కేటీఆర్ ప్రసంగం కొనసాగింది. ఇక కేటీఆర్ ప్రసంగానికి అధికార పార్టీకి చెందిన సభ్యులు పలువురు ఘాటుగా సమాధానం ఇచ్చారు. ఇక సభలోకి వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని ఉద్దేశించి గతంలో ఆమె చేసిన వ్యాఖ్యలకు సమాధానం ఇచ్చే ప్రయత్నం చేశారు. దీంతో సభలో గందరగోళ వాతావరణం నెలకొంది. తనను ఎందుకు చేస్తున్నారంటూ సబిత సీఎం రేవంత్‌ను నిలదీశారు. ఇక సీఎం మాటలకు భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబు కూడా వంతపాడారు. గందరగోళ పరిస్థితుల నడుమ సభను పది నిమిషాల పాటు వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ ప్రకటించారు. మళ్లీ తిరిగి సభ మధ్యాహ్నం 3.30 గంటల సమయంలో ప్రారంభమైంది. సబితా ఇంద్రారెడ్డికి మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని బీఆర్ఎస్ సభ్యులు పట్టుపట్టారు. స్పీకర్ వినిపించుకోకుండా అధికార సభ్యుడు గడ్డం వివేక్‌కు అవకాశం ఇచ్చారు.

బీఆర్ఎస్ సభ్యులు స్పీకర్ పోడియంలోకి వెళ్లి నిరసన వ్యక్తం చేశారు. సబితకు మైక్ ఇచ్చేందుకు సుముఖంగా లేని ప్రభుత్వం.. చివరకు బీజేపీ, ఎంఐఎం, సీపీఐ సభ్యులకు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వకుం డా ద్రవ్య వినిమయ బిల్లును ఆమోదించుకుంది. అనంతరం సభను గురువారానికి వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ ప్రకటించారు.

# మహిళల భద్రత కోసం వివిధ పథకాలు

## రూ.13,412కోట్లు ఖర్చు చేస్తోందన్న కేంద్రమంత్రి బండి

**న్యూఢిల్లీ :** దేశంలో మహిళల భద్రత కోసం వివిధ పథకాలు, కార్యక్రమాల కింద కేంద్ర ప్రభుత్వం రూ.13,412కోట్లు ఖర్చు చేస్తోందని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్ లోక్ సభలో వెల్లడిరచారు. మహిళా భద్రతా పథకాల కింద మహిళలు, పిల్లలపై లైంగిక వేధింపుల కేసులను నిర్వహించే పరిశోధకులతోపాటు ప్రాసిక్యూటర్ల సామర్థ్యం పెంపొందించేందుకు శిక్షణ ఇచ్చే నిబంధన ఉందా?, ఏయే కార్యక్రమాలు అమలు చేస్తున్నారంటూ ఎంపీ నీరజ్ శేఖర్ అడిగిన ప్రశ్నకు బండి సంజయ్ బదులిచ్చారు. ప్రధాని మోడీ ఆదేశాల మేరకు హోంమంత్రి ఆధ్వర్యంలో మహిళలు, చిన్నారుల రక్షణకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. దానికి సంబంధించిన వివరాలను కేంద్ర మంత్రి సభలో వెల్లడిరచారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ.. ఇంటర్ ఆపరేబుల్ క్రిమినల్ జస్టిస్ సిస్టమ్ కోసం రూ.3,375 కోట్లు, ఎమర్జెన్సీ రెస్పాన్స్ సపోర్ట్ సిస్టమ్ కోసం రూ.531.24కోట్లు, స్కీం ఫర్ మోడర్నైజేషన్ ఆఫ్ ఫోరెన్సిక్‌కు రూ.280 కోట్లు, జైళ్ల ఆధునీకరణకు రూ.950కోట్లు ఖర్చు చేస్తున్నట్లు చెప్పారు. అలాగే రాష్ట్రాల సైన్స్ ఫోరెన్సిక్ లాబరేటరీల పటిష్టత కోసం రూ.106.75 కోట్లు, సెంట్రల్ ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరీలు, ఫోరెన్సిక్ డేటా సెంటర్, 6 సెంట్రల్ ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరీల ఆధునికీకరణకు మరో రూ.354.25కోట్లు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. లాగే సేఫ్ సిటీ ప్రాజెక్టు కోసం రూ.2,840కోట్లు, మహిళలకు శిక్షణ, సామర్థ్యం పెంపు కోసం రూ.76.5కోట్లు, పేద ఖైదీల కోసం రూ.60కోట్లు, మానవ అక్రమ రవాణా నిరోధక(యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్) యూనిట్ కోసం రూ.113.76కోట్లు, మహిళా హెల్ప్ డెస్కులకు రూ.164.2 కోట్లు, చండీగడ్‌లో డీఎన్ఏ ల్యాబ్ ఏర్పాటుకు రూ.42.84 కోట్లు, మహిళలు, చిన్నారులపై సైబర్ నేరాల నియంత్రణకు రూ.224.76కోట్లు, సెంట్రల్ విక్టిమ్ కాంపోజిషన్ ఫండ్ కోసం రూ.200 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు వెల్లడిరచారు. ఢిల్లీ పోలీస్ స్కీమ్ ఫర్ ప్రొవైడిరగ్ ఫెసిలిటీ ఆఫ్ సోషల్ వర్కర్స్ , కౌన్సిలర్స్, న్యూ బిల్డింగ్ ఫర్ విమెన్ సెంట్రిక్ ఫెసిలిటీస్, స్పెషల్ నీడ్స్ ఫర్ విమెన్ అండ్ చిల్డ్రన్ కోసం రూ.38.8కోట్లు, నేషనల్ ఫోరెన్సిక్ ఇన్‌ఫ్రాస్టక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ పథకానికి రూ.2254కోట్లు, మొత్తంగా రూ.13,412 కోట్లు మన అమ్మలు, అక్కలు, చెలెళ్లు, బిడ్డల కోసం కేంద్రం ఖర్చు పెడుతున్నట్లు బండి సంజయ్ వివరించారు.

# సింగరేణి ప్రైవేటీకరణ సమస్యే లేదు

## హైదరాబాద్ ఎంపి అసద్ ప్రశ్నకు కిషన్ రెడ్డి సమాధానం

**న్యూఢిల్లీ :** సింగరేణిని ప్రైవేటీకరించే ఆలోచన కేంద్ర ప్రభుత్వానికి లేదని పార్లమెంట్ వేదికగా కేంద్ర బొగ్గు, గనులశాఖ మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. పార్లమెంట్ వేదికగా ఇటీవల ఓ ప్రశ్నకు కేంద్రమంత్రి మౌఖికంగా సమాధానం ఇచ్చారు. సింగరేణిని ప్రైవేటీకరించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వాటా 51శాతం, కేంద్ర ప్రభుత్వం వాటా 49శాతం ఉందని.. కేంద్రం సింగరేణిని ఎలా ప్రైవేటీకరిస్తుందని ప్రశ్నించారు. తాజాగా హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ మరోసారి సింగరేణి అంశంపై ప్రశ్నించారు. దీనికి కేంద్రమంత్రి లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారు. గనుల కేటాయింపులో పారదర్శకత ఉండేందుకే వేలం పక్రియను చేపడుతున్నామన్నారు. ఇందులో ప్రభుత్వాలతోపాటుగా ప్రైవేటు సంస్థలు పాల్గొంటున్నాయని తెలిపారు. సింగరేణిని ప్రైవేటీకరించే ఆలోచనేదీ కేందప్రభుత్వానికి లేదని పార్లమెంటు వేదికగా కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జీ.కిషన్ రెడ్డి మరోసారి స్పష్టం చేశారు. 24 జూలై నాడు పార్లమెంటు వేదికగా ఓ ప్రశ్నకు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మౌఖికంగా సమాధానం ఇచ్చారు. సింగరేణిని ప్రైవేటీకరించే ప్రసక్తే లేదని పునరుద్ఘాటించారు. రాష్ట్ర ప్రభుత్వం వాటా 51 శాతం, కేందప్రభుత్వం వాటా 49 శాతం ఉండగా.. కేంద్రం సింగరేణిని ఎలా ప్రైవేటీకరిస్తుందని అన్నారు. ఇదే ప్రశ్నను.. బుధవారం హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ అడగగా కేంద్రమంత్రి లిఖిత పూర్వక సమాధానం ఇచ్చారు. గనుల కేటాయింపులో పారదర్శకత ఉండేందుకే వేలం పక్రియను చేపడుతున్నామని, ఇందులో ప్రభుత్వాలతో పాటుగా ప్రైవేటు సంస్థలు కూడా పాల్గొంటాయని చెప్పారు.

కేంద్ర బ్జడెట్లో ఆం ధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రాధాన్యత ఇచ్చి వివిధ రైల్వే ప్రాజెక్టుల కోసం రూ.9,151 కోట్లు కేటా యించినందుకు ప్రధాని మోదీకి మచిలీపట్నం ఎంపీ బాలశౌరి ధన్యవాదాలు తెలిపారు. నవ్యాంధ్రప్రదేశ్ నిర్మాణానికి కేంద్రం నుంచి నిధులు రావాలని, రాష్ట్ర రాజధాని అమరావ తికి రైల్వే అభివృద్ధి పనుల నిమిత్తం మరిన్ని నిధులు కావాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. మచిలీప ట్నం - నర్సాపురం రైల్వే లైన్ ఏర్పాటు చేయ డం అభినందనీయమని, చెప్పారు.

## తెలంగాణలో రైతురుణ మాఫీ


### హర్షం వ్యక్తం చేస్తూ రాహుల్ పోస్ట్

**న్యూఢిల్లీ :** తెలంగాణలో ప్రస్తుతం రైతు రుణాల మాఫీ పండుగ కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ స్పందించారు. తెలంగాణలో రైతుల పంట రుణాలను మాఫీ చేయడంపై రాహుల్ గాంధీ హర్షం వ్యక్తం చేశారు . ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. తెలంగాణలో మరో ఎన్నికల హామీని నెరవేర్చామని పోస్ట్ చేశారు. 'తెలంగాణలో రైతులకు మళ్లీ శుభాకాంక్షలు. మన ఎన్నికల హామీ ప్రకారం.. తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ రుణమాఫీ రెండవ విడతను విడుదల చేసింది. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం.. రాష్ట్రంలోని 6.4 లక్షల రైతు కుటుంబాలకు రూ. 1.5 లక్షల వరకు రుణాన్ని మాఫీ చేసి వారిని ఆదుకుంది. ఒక వైపు బీజేపీ దేశవ్యాప్తంగా రైతులను అప్పుల ఊబిలో కూరుకునేలా చేయడమే కాకుండా ఎంఎస్‌పీకి చట్టబద్దత కూడా కల్పించడం లేదు. అందుకు భిన్నంగా కాంగ్రెస్ ప్రతి సందర్భంలోనూ రైతు కుటుంబాలకు సహాయం అందించడానికి కృషి చేస్తుంది. ఎన్నికల హామీలో భాగంగా రైతు రుణాలు మాఫీ చేస్తామని కాంగ్రెస్ నాయకత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. ఆ హామీకి కట్టుబడి.. ప్రభుత్వం ఏర్పాటైన తరువాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు రుణమాఫీ పక్రియను ప్రారంభించారు.

# కేటీఆర్ వంద పర్సెంట్ ఆర్టిఫీషియల్ సున్నా పర్సెంట్ ఇంటిలిజెన్స్

(మొదటిపేజీ తరువాయి)

చేశారా? సూరత్ నుంచి తెచ్చారా? అని ప్రశ్నించారు. బతుకమ్మ చీరల పథకంలో అవినీతి జరిగిందన్నారు. నేత కార్మికులకు పని కల్పించామంటూ అబద్దాలు చెప్పారని తెలిపారు. బతుకమ్మ చీరల డబ్బులు బకాయి పెడితే తాము చెల్లించామన్నారు. బతుకమ్మ చీరల కాంట్రాక్ట్ బినావిరీలకు అప్పగించారని.. సూరత్ నుంచి కిలోల చొప్పున చీరలు తెచ్చి కవిరీషన్ కొట్టేశారని ఆరోపించారు. ఎయిర్ పోర్టుకు ఎంఎంటీఎస్ సౌకర్యం కల్పిస్తామని కేంద్రం చెబితే వద్దని కేసీఆర్, కేటీఆర్ తిరస్కరించారన్నారు. ఎంఎంటీఎస్‌ను విమానాశ్రయం వరకు వేస్తామంటే అనుమతి ఎందుకివ్వలేదని ప్రశ్నించారు. దీనివెనుక ఆర్థిక కుట్ర ఏంటో అందరికి తెలియాలన్నారు. తామెప్పుడు పాతబస్తీని ఇస్తాంబుల్ చేస్తామని చెప్పలేదని... హుస్సేన్‌సాగర్ నీళ్లను కొబ్బరినీళ్లలాగా మార్చుతామనలేదని అన్నారు. యంగ్ ఇండియా స్కిల్ యునివర్సిటీ రేపు ప్రారంభిస్తామన్నారు. టూరిజం హబ్ క్రియేట్ చేస్తామంటున్నామని... ప్రపంచస్థాయి వైద్యం



హైదరాబాద్ నగరంలో అందుబాటులోకి వచ్చేలా ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. ఏషియన్ గేమ్స్ నిర్వహించిన హైదరాబాద్‌లో అన్ని స్టేడియంలు,ఆట స్థలాలు తాగుబోతులకు అడ్డాలుగా మారుతున్నాయన్నారు. ఒలింపిక్స్‌లో కాంస్యం వస్తేనే వందకోట్ల మంది సంబరపడే పరిస్థితి ఉందన్నారు. నిఖత్ జరీన్‌కు ఉద్యోగం ఇస్తామని చెప్పి గత బీఆర్ఎస్ సర్కార్ ఇవ్వలేదని మండిపడ్డారు. మహమ్మద్ సిరాజ్‌కు గ్రూప్1 ఉద్యోగం ఇస్తున్నామని తెలిపారు. ఫార్మాసిటీ అని వాళ్లన్నారని.. తాము ఫార్మా విలేజ్‌లు అంటున్నామని తెలిపారు. వేలఎకరాల్లో ఫార్మా కంపెనీలు పెడితే ఆ ప్రాంతమంతా కలుషితం అవుతుందని అన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను వ్యవసాయానికి అనుసంధానం చేసే ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. సికింద్రాబాద్, హైదరాబాద్, సైబరాబాద్‌లతో పాటు నాలుగవ సిటీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ముచ్చర్లలో గొప్ప నగరం సృష్టిస్తున్నామని వెల్లడిరచారు. ముచ్చర్లలో నాలుగవ సిటీ ఏర్పాటు చేస్తామని తెలిపారు. మన భవిష్యత్ నగరంగా ముచ్చర్ల కాబోతుందన్నారు. మెట్రో సౌకర్యం కూడా కల్పిస్తాం పెట్టుబడులు ఎవరు పెట్టాలన్నా ముచ్చర్లకి రావాలని కోరారు.

పది సంవత్సరాల్లో తెచ్చిన ఒక్క పాలసీ ఏమైనా ఉందా? అంటూ ప్రశ్నించారు. అగ్రికల్చర్, ఇండస్ట్రీ, ఐటీ, ఎక్సైజ్ పాలసీలు తీసుకొస్తామని సభలో సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు.

# సబితక్కపై అనుచితంగా మాట్లాడలేదు

- నేనెవరి పేర్లు అసెంబ్లీలో ప్రస్తావించలే
- గతంకన్నా మిన్నగా.. ప్రజాస్వామ్యంగా సమావేశాలు
- మీడియా చిట్‌చాట్‌లో సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, ప్రజానావ:** తెలంగాణలో అసెంబ్లీ సమావేశాలు వాడీవేడిగా సాగుతున్నాయి. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు మధ్య ఒక మినీ యుద్ధమే నడిచింది. ఈ క్రమంలో.. అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి విలేకరులతో చిట్‌చాట్‌లో భాగంగా కొన్ని విషయాలను పంచుకున్నారు. మోసం అనే పదానికి ప్రత్యామ్నాయం సబిత అని భట్టి చెప్పారని సీఎం తెలిపారు. సబితక్క కోసం ప్రచారానికి పోతే తన విరీద కేసులయ్యాయని సీఎం గుర్తుచేసుకున్నారు. అక్కల మాటలు నమ్మి నేను మోసపోయానని కేటీఆర్‌కు చెప్పానని, వాళ్ల పేర్లు చెప్పలేదుగా అని అన్నారు. తనను కాంగ్రెస్‌లోకి రమ్మని చెప్పిన సబిత అక్క తనకు అండగా ఉండాల్సింది పోయి పార్టీ మారిందని, తాను మాట్లాడిన దాంట్లో అన్ పార్లమెంట్ భాష లేదని, తాము అసెంబ్లీని డెమోక్రటిక్‌గా నడుపుతున్నామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. ఇంకా చాలా విషయాలను సీఎం రేవంత్ రెడ్డి పంచుకున్నారు. ఆ విషయాలు ఆయన సభలో చాలా టైం ఇచ్చినా... అవకాశం ఇవ్వలేదు అంటున్నారు.. సబితక్కకు కూడా మాట్లాడేందుకు అవకాశం ఇచ్చాము.. అక్క వ్యక్తిగతంగా మాట్లాడినందుకే, నేను మిగతాది పూర్తి చేసిన.. కేసీఆర్, హరీష్ ఎందుకు దుమ్మాకొట్టారు... సబితక్క ఇంత ఆవేదన చెందితే కేసీఆర్, హరీష్ రావులు సభలోకి రావాలిగా, మాట్లాడాలిగా.... కేటీఆర్, హరీష్ రావులు మేమే చాలు అన్నప్పుడు, ప్రతిపక్ష నాయకుడిగా కేసీఆర్‌ను తీసేయ్యండి.. అసెంబ్లీలో ఇంత చర్చ ఉమ్మడి రాష్ట్రంలో కూడా జరగలేదు... నేను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో ఎమ్మెల్యేగా ఉన్నాను.. కానీ ఇప్పుడు నడుస్తున్న అసెంబ్లీ డెమొక్రసీగా నడుస్తోంది.. కేంద్ర ప్రభుత్వ బడ్జెకు అనుబంధంగా రాష్ట్ర బడ్జె ట్ ఉంటుంది.. సభలో సస్పెన్షన్ ఉండొద్దన్నదే మా ఆలోచన.. అవసరాన్ని బట్టి ఎమ్మెల్యేల సభ్యత్వం కూడా రద్దు కావొచ్చు.. గతంలో కోమటి రెడ్డి, సంపత్ కుమార్ సభ్యత్వాలు రద్దు చేశారు. దేనికైనా సమయం సందర్భాన్ని బట్టి ఉంటుంది.. మేము ఇంకా మార్షల్స్‌ను కూడా వాడటం లేదు.. ఈ మధ్యలో నాతో కలిసి 10 నుంచి 12 మంది బీఆర్ఎస్ ఎమ్యెల్యేలు టీ తాగారు.. కలవడం, టీ తాగడం అనేది రాజకీయాలకు సంబంధం లేదు.. పొత్తులో ఎంతో మంది సీట్లు కోల్పోయారు.. అందులో భాగంగానే సబితక్క కొడుకుకు టికెట్ రాకపోవచ్చు..అని అన్నారు.

# నేడు సిఎం రేవంత్ దిష్టిబొమ్మల దహనం

## కార్యకర్తలకు బిఆర్ఎస్ నేత కేటీఆర్ పిలుపు

**ఖైరతాబాద్, ప్రజానావ:** పార్టీ సీనియర్ మహిళా శాసన సభ్యులు సబితా ఇంద్రారెడ్డి, సునీత లక్ష్మారెడ్డిల పైన ముఖ్య మంత్రి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా గురువారం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మల దహనానికి భారత రాష్ట్ర సమితి పిలుపునిచ్చింది. తెలంగాణ సంస్కృతిలో ఆడబిడ్డలకు ప్రత్యేక గౌరవం, స్థానం ఉందన్న కనీస సోయి లేకుండా ఆడబిడ్డలను నమ్ముకుంటే ఆగమైతావంటూ, ఆడబిడ్డలను నమ్ముకుంటే ముంచుతారంటూ... జీవితం బస్టాండ్ పాలవుతుందంటూ ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా తన స్థాయి మరిచి చేసిన నీచమైన వ్యాఖ్యలను ప్రతి ఒక్కరూ ఖండించాల్సిన అవసరం ఉందని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. సుదీర్ఘ కాలం పాటు ప్రజల మన్ననలు అందుకుంటూ కార్యకర్తల ఆశీర్వాదంతో, అనేక త్యాగాలతో ప్రజలకు సేవ చేస్తున్న ఇద్దరు సీనియర్ మహిళ సభ్యులపైన, అహంకారంతో రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు తెలంగాణ ఆడబిడ్డలందరికీ మనసులను నొప్పించాయని.. జీవితంలో ఎదగాలనుకుంటున్న ప్రతి ఒక్క మహిళకు, ఆడబిడ్డకు ఈ వ్యాఖ్యలు అవమానకరమని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేసారు. అధికారం అహంకారంతో రేవంత్ రెడ్డి మాట్లాడిన వ్యాఖ్యలను తెలంగాణ సమాజమంతా ముక్తకంఠంతో ఖండించాల్సిన అవసరం ఉన్నదని తెలిపిన కేటీఆర్, రేవంత్ రెడ్డి చేసిన ఈ వ్యాఖ్యలకు నిరసనగా గురువారం ఆయన దిష్టిబొమ్మల దహనానికి పిలుపునిచ్చారు. దిష్టిబొమ్మల దహనంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా... ప్రతి ఒక్కరు రేవంత్ రెడ్డి వెంటనే తన వ్యాఖ్యలను ఉపసంహరించుకొని అసెంబ్లీ సాక్షిగా తెలంగాణ ఆడబిడ్డలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. మహిళలను నమ్ముకుంటే బతుకు బస్టాండ్ అవుతుందని ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి మాట్లాడడం శోచనీయమన్నారు.

## హైదరాబాద్‌కు భారీ వర్ష ముప్పు

### ఐఎండీ అధికారుల హెచ్చరిక

**ఖైరతాబాద్, ప్రజానావ:** భాగ్యనగరానికి వరదల ముప్పు పొంచి ఉందని వాతావరణ శాఖ అధికారులు అంటు న్నారు. జులైలో భారీ వర్షాలతో అల్లాడిన హైదరాబాద్ వాసులకు మరో గండం పొంచి ఉందని హెచ్చరిస్తున్నారు. ఆగస్టు నెలలో సాధారణం కంటే అధిక వర్షపాతం నమోదవుతుందని ఐఎండీ అధికారులు బుధవారం తెలిపారు. ముఖ్యంగా ఆగస్టు చివరిలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వారు అంచనా వేస్తున్నారు. ఆగస్టు 15 నుంచి 30 మధ్యకాలంలో రికార్డు స్థాయిలో వర్షపాతం నమోదవుతుం దని అంచనా వేశారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలతో వాగులు, వంకలు పొంగిపొర్లు తున్నాయి. భారీ వర్షాల కారణంగా అసిఫాబాద్‌లో జనజీవనం అస్తవ్య స్తంగా మారింది. ఇప్పటివరకు హైదరాబాద్‌లో 282.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. అంటే సాధారణం (280.7 మిల్లీమీటర్ల) కంటే స్వల్పంగా ఎక్కువ వర్షపాతం నమోదైందన్నమాట. తెలంగాణ స్టేట్ డెవలప్‌మెంట్ ఎ÷-లానింగ్ సొసైటీ డేటా ప్రకారం జూన్ మొదటి రెండు వారాల్లో భారీ వర్షాలు కురిశాయి. జూన్ చివరి వారంలో అధిక వర్షపాతం నమోదైంది. జులైలో సాధారణం నుంచి మోస్తరు వర్షాలు కురిశాయి. జులై చివరివారంలో లోటు వర్షపాతం నమోదైంది. ఇక తెలంగాణలో రానున్న 2 రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఉత్తర బంగాళాఖాతంలో ఏర్పడిన అల్ప పీడన ప్రభావంతో రాష్ట్రంలో మరో రెండ్రోజుల పాటు వర్షాలు కురుస్తాయని చెప్పారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. గడిచిన వారం పదిరోజులుగా రాష్ట్రంలో వర్షాలు కురుస్తూనే ఉన్నాయి.

# వయనాడ్ విపత్తుపై ముందస్తు హెచ్చరిక

## రాజ్యసభలో అమిత్ షా ప్రకటన

**న్యూఢిల్లీ :** కేరళ విలయంపై రాష్ట్ర ప్రభుత్వాన్ని ముందుగానే హెచ్చరించామని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా తెలిపారు. బుధవారం రాజ్యసభలో ఆయన మాట్లాడుతూ.. జుల్కై 23నే వయనాడ్ ప్రకృతి వైపరీత్యంపై సీఎం పినరయ్ విజయన్‌కి కేంద్ర బలగాలు హెచ్చరించాయని వెల్లడిరచారు. అయితే కేరళ ప్రభుత్వం ముందస్తు హెచ్చరికలను పట్టించుకోలేదని, జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం బెటాలియన్‌ల రాకతో కూడా అప్రమత్తం కాలేదని విమర్శించారు. కేరళలో కొండచరియలు విరిగిపడిన ఘటనలో మృతుల సంఖ్య 185కి చేరగా, ఇంకా 225 మంది ఆచూకీ లభించలేదు. ఈ విషాద ఘటన తరుణంలో మోదీ ప్రభుత్వం కేరళ సర్కార్‌తోపాటు రాష్ట్ర ప్రజలకు అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. కేంద్రం నుంచి అన్ని రకాల సహాయ సహకారాలు అందజేస్తామని పేర్కొన్నారు. కొండచరియలు విరిగిపడే ఏడు రోజుల ముందే జుల్కై 30న ముందస్తు హెచ్చరికలు జారీ చేశామని, జుల్కై 24న మరో హెచ్చరిక పంపినట్లు షా తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యంతోనే భారీగా ప్రాణ నష్టం జరిగిందని ఆయన ఆరోపించారు. అప్పటికే 9 ఎన్డీఆర్ఎఫ్ బృందాలను కేరళకు పంపినట్లు వివరించారు. అయితే కేంద్రం ముందస్తు హెచ్చరికలతో ఒడిశా, గుజరాత్ సహా పలు రాష్ట్రాలు అప్రమత్తం అయ్యాయని, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు ఘటనా స్థలానికి చేరుకున్న వెంటనే కేరళ ప్రభుత్వం అప్రమత్తమై చర్యలు తీసుకుంటే ప్రాణ నష్టం తగ్గేదని తెలిపారు. అయితే ఇప్పటివరకు 185 మృతదేహాలను వెలికితీసినట్టు మంత్రి నిత్యానంద్ రాయ్ చెప్పారు.

## రేవంత్‌కు కేసీఆర్ ఫోబియా

(మొదటిపేజీ తరువాయి)

విరీరు కూర్చున్న సచివాల యపు సౌధ రాజసంలో కేసీఆర్.. టీ హబ్, టీ వర్క్స్, వీ హబ్ సృజనలో కేసీఆర్.. వ్యూహాత్మక రహదారుల దర్జాలో కేసీఆర్.. ప్రపంచంలోని అతి పెద్ద అంబేద్కర్ విగ్రహ మెరుపుల్లో కేసీఆర్.. అమర దీపం ఆశయల్లో కేసీఆర్.. అని కేటీఆర్ పేర్కొన్నారు. శాసనసభలో ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ విమర్శలు గుప్పించే ప్రయత్నం చేశారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అభినందించడం కాదు.. అభిశంసించాలి అని కేటీఆర్ ధ్వజమెత్తారు. ఎందుకు ఈ ప్రభుత్వాన్ని అభినందించాలని కేటీఆర్ నిలదీశారు. చక్కటి బ్జడెట్ ప్రవేశపె ట్టాం.. మమ్మల్ని అభినందిస్తారేమో అని అనుకు న్నట్టు భట్టి విక్రమార్క మాట్లాడుతున్నారు. ఎందుకు అభినందించాలి..? ఏం చూసి అభినందించాలి..? ఆరు నూరైనా ఆరు గ్యారెంటీలను వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పి మాట తప్పినం దుకు అభినందించాలా..? డిక్లరేషన్లకు దిక్కు మొక్కు లేకుండా చేసినందుకు అభినందించా లా.? 420 హావిరీలను తుంగలో తొక్కినందుకు అభినందించాలా..? అభినందించడం కాదు మిమ్మల్ని అభిశంసించాలి. మన దగ్గర రీకాల్స్ సిస్టం లేదు కాబట్టి ఈ రాష్ట్ర ప్రజలు నాలుగేండ్లు భరించాలి తప్ప మరో మార్గం లేదు. ఎన్నో హావి రీలు, వాగ్దానాలు ఇచ్చి మరిచారు. అరచేతిలో వైకుంఠం చూపించి, నానా మాటలు చెప్పి అధికా రంలోకి వచ్చారు. వాటిని చేయలేక ఇప్పుడు ఇ బ్బంది పడుతున్నారు. మార్పు రావాలి కాంగ్రెస్ రావాలి అని స్లోగన్‌తో యాడ్స్ చేశారు. ఈ మార్పు మార్పు అనే దానికి పల్ల దుర్గయ్య అనే కవి మంచి పద్యం చెప్పారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆ పద్యం సరిగ్గా సరిపోతుందని తెలుపు తూ కేటీఆర్ ఆ పద్యాన్ని సభలో చదివి వినిపించారు.

## యూపీఎస్సీ చైర్‌పర్సన్‌గా ప్రీతి సూదాన్

- నేడు బాధ్యతలు స్వీకరించనున్నట్లు వెల్లడి

**న్యూఢిల్లీ :** యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నూతన ఛైర్‌పర్సన్‌గా ప్రీతి సుదాన్ నియమితులయ్యారు. 2025, ఏప్రిల్ 29వ తేదీ వరకు లేకుంటే.. తదుపరి ఆదేశాలు వెలువడే వరకు ఆమె ఈ పదవిలో కొనసాగనున్నారు. ప్రస్తుతం యూపీఎస్సీ సభ్యురాలిగా ఆమె కొనసాగుతున్నారు. ఆగస్ట్ 1వ తేదీన గురువారం ఆమె యూపీఎస్సీ ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టనున్నారు. అయితే ఇప్పటి వరకు యూపీఎస్సీ ఛైర్మన్‌గా ఉన్న మనోజ్ సోని.. వ్యక్తిగత కారణాలతో రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. దీంతో కొత్త యూపీఎస్సీ ఛైర్మన్ నియామకం అనివార్యమైంది. ఇటీవల వరకు యూపీఎస్సీ ఛైర్మన్‌గా గుజరాత్‌కు చెందిన మనోజ్ సోని ఉన్నారు. 2029 ఏడాది చివర వరకు ఆయన ఆ పదవిలో కొనసాగవలసి ఉంది. కానీ వ్యక్తిగత కారణాలతో ఆయన ఆ పదవికి రాజీనామా చేశారు. మరోవైపు ఆ కొద్ది రోజుల ముందే.. మహారాష్ట్రలోని పుణె ట్రైయినీ కలెక్టర్ పూజా ఖేద్కర్ వ్యవహార శైలి వివాదాస్పదంగా మారింది. దానితోపాటు ఆమె దివ్యాంగుల కోటాలో ఐఏఎస్ పదవికి ఎంపికయ్యారంటూ ఆరోపణలు వెల్లువెత్తాయి. సరిగ్గా అలాంటి వేళ యూపీఎస్సీ ఛైర్మన్ పదవికి మనోజ్ సోని రాజీనామా చేశారు. దీంతో ఆయన రాజీనామా రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే పూజా ఖేద్కర్ అంశానికి మనోజ్ సోని రాజీనామాకు ఎటువంటి సంబంధం లేదని ఇప్పటికే కేంద్రం స్పష్టత ఇచ్చింది. అదీకాక మనోజ్ సోని.. ప్రధాని మోదీకి అత్యంత సన్నిహితుడనే ఓ ప్రచారం సైతం సాగుతుంది. 1983, బ్యాచ్ ఐఏఎస్ అధికారి.. ప్రీతి సుదాన్. ఇక ప్రీతి సుదాన్ భర్త రణదీప్ సుదాన్ సైతం ఐఏఎస్ అధికారే. వీరిద్దరు ఆంధ్రప్రదేశ్ కేడర్ ఐఏఎస్‌లు. ఉమ్మడి ఏపీలోని వివిధ జిల్లాలకు వీరిద్దరు కలెక్టర్లుగా పని చేసిన విషయం విదితమే.

# నేను బాగానే చదువుకున్నా..

## రెండు డిగ్రీలు చేసి.. ఉద్యోగం కూడా చేశా

## సీఎం రేవంత్ రెడ్డి ఏం చదివాడో తెలియదు

## చదువులపై కేటీఆర్, రేవంత్ పరస్పర విమర్శలు



**హైదరాబాద్, ప్రజానావ:** ప్రయివేటు రంగంలో ఉద్యోగాలకు 610 జీవో, ముల్కీ రూల్స్ అవసరం లేదని, అవి కేవలం ప్రభుత్వ ఉద్యోగాలకు మాత్రమే వర్తిస్తాయని సీఎం రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే కేటీఆర్ చురకలంటించారు. శాసనసభలో ద్రవ్య వినియమ బిల్లుపై చర్చ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి పాలసీలు తెస్తామన్నారు కానీ ఇప్పటి వరకు ఒక్క కొత్త పాలసీ తేలేదు. కేసీఆర్ అంటే జలసీ తప్ప.. ఏ పాలసీ తేలేదు. మహేశ్వరంను న్యూయార్క్‌లా, మూసీని లండన్ థేమ్స్ నదిలా మారుస్తాం అని రేవంత్ రెడ్డి అన్నారు. ఇక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అన్నారు. ఎవరి ఇంటెలిజెన్స్ ఏంటో ప్రజలు తేల్చుతారు. నేను చదువుకుని వచ్చాను. నేను రెండు మాస్టర్ డిగ్రీలు చదివాను. పుణెలో మాస్టర్స్‌లో బయోటెలక్నాలజీ చేశాను. న్యూయార్క్ వెళ్లి ఎంబీఏ చేశాను. గుంటూరులో కూడా ఇంటర్ చదివాను. అంతటా చదివాను. సర్టిఫికెట్లు చూపే పరిస్థితి నాకుంది. రేవంత్ రెడ్డిని ఉద్దేశించి.. వారు ఎక్కడ చదువుకున్నారో నాకు తెల్వదు. ఏం చదువుకున్నారో తెల్వదు. నేనైతే కష్టపడ్డాను.. ఉద్యోగం సంపాదించాను. అదే ఉద్యోగం మీద ఇండియాకు వచ్చాను. మరి నాకు ఇంటెలిజెన్స్ ఉందా లేదా అంటే నేను పోటీ పరీక్షలు రాశాను. ఇంటర్వ్యూలు అటెండ్ అయ్యాను. ముఖ్యమంత్రి గతం గురించి నాకు తెల్వదు కానీ ఆయన గురించి రకరకాలుగా చెప్తారు. ఎవరి ఇంటెలిజెన్స్ ఏందో అందరూ విన్నారు అని కేటీఆర్ పేర్కొన్నారు. ఇక రేవంత్ రెడ్డి చాలా అదృష్టవంతులు. చిన్న వయసులోనే సీఎం అయ్యారు. ఆయన గురించి గొప్పగా చెబుతున్నాను. రేవంత్ రెడ్డి దాదాపు 18 ఏండ్ల నుంచి నాకు తెలుసు. మంచి మిత్రులు.. చాలాసార్లు బయట మాట్లాడుకున్నాం. గత 10 ఏండ్లలో చెడింది.. అదే వేరే విషయం అని కేటీఆర్ తెలిపారు. ఈ క్రమంలోనే సీఎం రేవంత్ రెడ్డి జోక్యం చేసుకుని.. నేను కొండారెడ్డిపల్లి, తాండ్ర, వనపర్తి, హైదరాబాద్‌లో ప్రభుత్వ విద్య అభ్యసించాను. నేనేం జ్ఞానం కోసం పక్క రాష్ట్రాలకు పోలేదు. గుంటూరు కూడా పోలేదు. 610 జీవో, ముల్కీ రూల్స్ అప్లై చేసినా.. తెలంగాణలోని ప్రతి ఉద్యోగానికి నాకు అర్హత ఉంది. మరి గుంటూరులో చదువుకున్న వారికి అర్హత ఉందో లేదో తెలియదు అని రేవంత్ వ్యాఖ్యానించారు. వెంటనే కేటీఆర్ స్పందిస్తూ.. గుంటూరులో 11, 12 చదివాను. విజ్ఞాన్‌లో చదివాను అనే విషయం చెబుతూనే ఉన్నాను. దాచడం లేదు. కానీ ప్రయివేటు రంగంలో ఉద్యోగం సంపాదించాను. 610 జీవో ప్రయివేటు రంగంలో వర్తించదు.. కేవలం ప్రభుత్వ రంగంలోని ఉద్యోగాలకు మాత్రమే వర్తిస్తుందన్న విషయం గ్రహించాలని రేవంత్ రెడ్డికి కేటీఆర్ చురకలంటించారు.



## జీఎస్టీ వాతలపై గళంవిప్పిన గడ్కరీ

- జనరల్, హెల్త్ ఇన్సూరెన్స్‌లపై 18శాతం జీఎస్టీయా?
- ఇది వ్యక్తి కష్టం, ఆరోగ్యాలపై పన్ను విధించడమే
- వెంటనే దృష్టి సారించాలంటూ నిర్మలా సీతారామన్‌కు లేఖ

**న్యూఢిల్లీ:** జీఎస్టీ వాతలపై ఇంతకాలం విపక్షాలు ప్రస్తావిస్తూ రాగా..తొలిసారిగా అధికార పక్షంలోనూ చర్చ మొదలయ్యింది. ఈ విషయంలో కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ తొలిసారి పెదవి విప్పారు. ఇవేమి వాతలంటూ ఆర్థికమంత్రి దృష్టికి తెచ్చే ప్రయత్నం చేశారు. పేద, మధ్య తరగతి ప్రజలు చెల్లిస్తున్న జీవిత, వైద్య బీమా ప్రీమియంలపై 18 శాతం వస్తు సేవల పన్ను జీఎస్టీని ఉపసంహరించుకోవాలని కోరుతూ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ లేఖ రాశారు. లైఫ్, మెడికల్ ఇన్సూరెన్స్ ప్రీమియంలపై 18 శాతం జిఎస్‌టిని తగ్గించాలని ఆ లేఖలో కోరారు. ఆరోగ్య, జీవిత బీమా పాలసీలపై పన్ను విధించడం అంటే.. ఒక వ్యక్తి కష్టం, అనారోగ్యంపై పన్ను విధించినట్లేనని తెలిపారు. అదే విధంగా వైద్య బీమా ప్రీమియం రంగంపై 18 శాతం జిఎస్‌టి తీవ్ర ప్రతికూల ప్రభావాన్ని చూపే అవకాశం ఉందన్నారు. జీవిత, వైద్య బీమా ప్రీమియంపై జీఎస్టీ చెల్లించడం సీనియర్ సిటిజన్లకు పెద్ద సవాలుతో కూడుకున్నదని తెలిపారు. ఈ అంశంపై పునరాలోచించుకోవాలని విజ్ఞప్తి చేశారు. బీమా పరిశ్రమకు సంబంధించిన సమస్యలపై నాగ్‌పూర్ డివిజనల్ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయీస్ యూనియన్ తనకు మెమోరాండం సమర్పించిందని లేఖలో పేర్కొన్నారు. కాగా... ఆరోగ్య బీమా ప్రీమియంలపై జీఎస్టీని పునపరిశీలించాలని నిర్మలా సీతారామన్‌కు గతంలో పలు మార్లు అభ్యర్థనలు వచ్చాయి. వ్యక్తిగత ఆరోగ్య పాలసీలపై జీఎస్టీని 18 శాతం నుంచి 5 శాతానికి తగ్గించాలని ఈ ఏడాది జూన్‌లో కాన్ఫెడరేషన్ ఆఫ్ జనరల్ ఇన్సూరెన్స్ ఏజెంట్స్ అసోసియేషన్స్ ఆఫ్ ఇండియా సంఘం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. సామాజిక భద్రతకు కొలమానంగా ఈ పాలసీలను కొనుగోలు చేసేలా ప్రజలను ప్రోత్సహించడంలో మీరు చేసే తగ్గింపు సహాయపడుతుందని నాన్-లైఫ్ ఇన్సూరెన్స్ ఏజెంట్ల సంఘం తెలిపింది. పెరిగిన పన్నుల రీత్యా గత 5 సంవత్సరాలలో ఆరోగ్య బీమా ప్రీమియం దాదాపు రెండింతలు పెరిగిందని.. దీంతో పాలసీలు తీసుకునేవారి సంఖ్య గణనీయంగా పడిపోయిందని ఆవేదన వ్యక్తం చేసింది. కొంతమంది ఆరోగ్య బీమా పాలసీలు తీసుకున్నా మళ్లీ రెన్యువల్ చేసుకోవడం లేదని.. రెన్యువల్ చేసుకున్న వారు 65 నుంచి 75 శాతం వరకే ఉంటుందని పేర్కొంది. బీమా ప్రీమియంలను తరచుగా పెంచడం, ఎక్కువ జీఎస్‌టీ రేటు కారణంగా చాలామంది పాలసీదారులు ప్రీమియం చెల్లించలేకపోతున్నారని సంఘం పేర్కొంది.

# ఎన్నికలకు ముందు రజనీకాంత్..

# తరవాత గజనీకాంత్

- అశోక్‌నగర్ వెళ్లి ఒక్క ఉద్యోగం అయినా వచ్చిందా అడుగుదాం
- కాంగ్రెస్ ఉద్యోగం ఇచ్చిందంటే రాజకీయ సన్యాసం తీసుకుంటా
- బీఆర్ఎస్ హయాంలో ఇచ్చిన ప్రకటనల మేరకే ఉద్యోగాల భర్తీ
- ప్రభుత్వ తీరు అధ్వాన్నంగా ఉందని అసెంబ్లీ కేటీఆర్ విమర్శలు



**హైదరాబాద్, ప్రజానావ:** తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ఏడో రోజు బుధశారం ద్రవ్య వినిమయ బిల్లును డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రవేశపెట్టారు. ఆపై ద్రవ్య వినిమయ బిల్లుపై సభలో చర్చను బీఆర్ఎస్ సభ్యుడు కేటీఆర్ మొదలు పెట్టారు. పదేళ్ల క్రితం కిరణ్‌కుమార్‌రెడ్డి.. తెలంగాణ చీకట్లతో నిండిపోతుందని చెప్పారని.. తెలంగాణ వారికి పాలించే సత్తా ఉందా?.. అని ఉమ్మడి రాష్ట్రంలో హేళన చేశారని గుర్తుచేశారు. పదేళ్లలో రాష్ట్ర సంపద పెరిగిందని గతంలో భట్టి విక్రమార్క చెప్పారని.. కానీ అధికారంలోకి వచ్చాక.. మాట మారుస్తున్నారన్నారు. విభజన జరిగితే తెలంగాణ అంధకారం అవుతుందన్నారని.. తెలంగాణ వస్తే శాంతిభద్రతల సమస్యలు వస్తుందన్నారని అన్నారు. ఏపీ - తెలంగాణలో మత ఘర్షణలు వస్తాయన్నారని, అలాగే తెలంగాణలో నక్సలైట్ల రాజ్యం వస్తుందన్నారని ఆనాటి సంగతులను గుర్తుచేశా రు. అంతేకాకుండా తెలంగాణ వారికి పరిపాలన సామర్థ్యం ఉందా? అని కూడా అన్నారన్నారు. రాష్ట్రానికి పెట్టు బడులు రావని.. ఉన్నవి పోతాయన్నారని తెలిపారు. కానీ ఇప్పుడు టాప్-4 స్టేట్స్‌లో తెలంగాణ ఉందని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన రిపోర్టులోనే పరస్పర విరుద్ధ అంశాలు ఉన్నాయన్నారు. బీఆర్ఎస్ పాలన గురించి మీరు మాట్లాడుతున్నప్పుడు.. గత కాంగ్రెస్ పాలనపై మేమెందు కు మాట్లాడకూడదని ప్రశ్నించారు. ఓట్లకు ముందేమో అభయహస్తం.. ఓట్ల తర్వాత శూన్యహస్తమని విమర్శించా రు. నిర్మాణాత్మక ప్రతిపక్షంగా బీఆర్ఎస్ పనిచేస్తుందని స్పష్టం చేశారు. మంచి నిర్ణయాలకు బీఆర్ఎస్ ఎప్పుడూ మద్దతు ఇస్తుందన్నారు. స్కిల్ వర్సిటీని తప్పకుండా స్వాగతిస్తామని తెలిపారు. రాష్ట్రం క్యాన్సర్, ఎయిడ్స్ రోగిలా దివాలా తీసిందనడం కరెక్ట్ కాదన్నారు. కరోనా తో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అతలాకుతలమైందన్నారు. కరోనా ముందు తాము కూడా జీతాలు సక్రమంగానే ఇచ్చామని చెప్పారు. రైతుబంధు, పింఛన్లు, కల్యాణలక్ష్మి ఆగవద్దని అనుకున్నామన్నారు. ఎస్సీ, ఎస్టీలకు ఇచ్చే సాయం ఆపకూడదని నిధులు మళ్లించి ఉండవచ్చని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో కాంట్రాక్టు మెడికల్ ఆఫీస ర్లకు 10 నెలలుగా జీతాలు లేవని.. బీఆర్ఎస్ పాలనలో అప్పులు.. రెవెన్యూ బిల్లులకు లోబడి ఉన్నామన్నారు. మేం చేసిన నికర అప్పు రూ.3,85,340 కోట్లు మాత్రమే. మేం చేసిన అప్పులు చెప్పినవాళ్లు.. మేం ఇచ్చిన ఆస్తుల గురించి చెప్పాలి. సంపద చూస్తేనే అప్పులు ఇస్తారని కేటీఆర్ పేర్కొన్నారు. అలాగే.. బడ్జెట్‌లో కోతలు, ఎగవేత లతో మసిబూసి మారేడుకాయ చేశారు. రైతు భరోసాకు బడ్జెట్ ఏదని ప్రశ్నించారు. పెన్షన్ డబుల్ చేసే కేటాయిం పులు ఎక్కడని ప్రశ్నించారు. కాంగ్రెస్ తీరు ఎన్నికల ముందు రజినీకాంత్, తర్వాత గజినీకాంత్‌లా ఉందని ఎద్దేవా చేశారు. తెలంగాణ పోరాటాల గడ్డ.. మభ్యపెడితే ఊరుకోదని కేటీఆర్ అన్నారు. చార్జిషీట్లు, రికవరీలు కాంగ్రెస్ ప్రభుత్వంపై వేయాలన్నారు. ఈ క్రమంలోనే సీఎం రేవంత్ రెడ్డి, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్కకు కేటీఆర్ సవాల్ ఒకటి విసిరారు. అశోక్ నగర్, చిక్కడపల్లి లైబ్రరీకి వెళదామని.. ఒక్క కొత్త ఉద్యోగం ఇచ్చినట్లు యువకులు చెబితే అక్కడే రాజీనామా చేయడమే కాదు.. రాజకీయ సన్యాసం చేస్తానంటూ కేటీఆర్ ఛాలెంజ్ చేశారు. పైగా రేవంత్, భట్టికి పౌర సన్మానం కూడా చేస్తా మని కేటీఆర్ వెల్లడించారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భం గా అశోక్‌నగర్ వచ్చారు రాహుల్ గాంధీ. ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని, ఏడాది లోపే 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని రాహుల్ గాంధీ ట్వీట్ చేశారు. నిజంగా రాహుల్ ట్వీట్, వీరి నిర్వాకం చూసిన తర్వాత గోబెల్స్ బతికి ఉంటే వీళ్ల దగ్గర ట్యూషన్ నేర్చుం టా అని పోతుండే. 30 వేల ఉద్యోగాలు ఇచ్చామని బ్జడెట్‌లో చెప్పారు. నోటిఫికేషన్లు ఎప్పుడు ఇచ్చారు.. పరీక్ష ఎప్పుడు జరిగింది. నియామకాలు ఎప్పుడు ఇచ్చారో చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. 30 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఎప్పుడో ఇచ్చామో తేదీలు ఉన్నాయి. స్టాఫ్ నర్సులకు 2022 డిసెంబర్ 20న నోటిఫికేషన్ ఇచ్చి 2023 ఆగస్టులో పరీక్షలు నిర్వహించాం. సింగరేణి ఉద్యోగులకు 2022 జూన్‌లో నోటిఫికేషన్ ఇచ్చి అదే ఏడాది సెప్టెంబర్‌లో పరీక్షలు నిర్వహించాం. పోలీసు కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఏప్రిల్ 2022లో నోటిఫికేషన్ ఇచ్చాం. 2022 ఆగస్టులో ప్రిలిమ్స్, 2023 జనవరిలో ఫిజికల్ టెస్టులు, 2023 ఏప్రిల్‌లో మెయిన్స్ పరీక్షలు నిర్వహించాం. ఇవన్నీ కలిపి 30 వేల ఉద్యోగాలు మేం ఇచ్చాం మేం ఇచ్చాం అంటున్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో పరీక్షలు పూర్తయ్యాయి. ఇప్పుడు వీరు నియామక పత్రాలు ఇచ్చారు. ప్రజలను, నిరుద్యోగ యువతను తప్పుదోవ పట్టించిన మీ మీద ఛార్జిషీటు వేయాలి. జాబుల జాతర బదులు అబద్ధాల జాతర నడుస్తుంది. ఇంట్లో ఉన్న క్యాలెండర్ మరో నాలుగు నెలల్లో మారిపోతది కానీ జాబ్ క్యాలెండర్ అత్త లేదు.. పత్త లేదు అని కేటీఆర్ విమర్శించారు. అశోక్‌నగర్‌లో ఏ ఒక్క యువతి, యువకుడు అయినా.. కాంగ్రెస్ ప్రభుత్వంలో కొత్తగా ఒక్క ఉద్యోగం వచ్చిందని చెప్పినా.. అక్కడే నేను రాజీనామా చేసి రాజకీయ సన్యాసం తీసుకుంటాను. కొత్తగా ఉద్యోగాలు ఇచ్చారని ఎవరైనా చెబితే అక్కడే ఉన్న సిటీ సెంట్రల్ లైబ్రరీలో మా పార్టీ తరపున లక్షలాది యువకులతో సీఎం, డిప్యూటీ సీఎంకు పౌర సన్మానం చేయిస్తానని కేటీఆర్ తెలిపారు.

# అరచేతిలో స్వర్గం చూపేలా బడ్జెట్

- అనిశ్చితి నుంచి అభివృద్ధి దిశగా పదేళ్ల పాలన
- అప్పులే కాదు.. సంపద సృష్టించి ఇచ్చాం
- కరోనాతో కొంత ఇబ్బందిపడ్డ మాట వాస్తవం
- బట్ట కాల్చి మీద వేసేలా కాంగ్రెస్ పాలన
- ద్రవ్య వినిమయ చర్చలో కేటీఆర్



**హైదరాబాద్, ప్రజానావ:** కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో అరచేతిలో స్వర్గం చూపించింది.. బడ్జెట్‌లో మాత్రం మోచేతికి బెల్లం పెట్టిందని రేవంత్ రెడ్డి సర్కార్‌పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ నిప్పులు చెరిగారు. శాసనసభలో ద్రవ్య వినిమయం బిల్లుపై చర్చ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. పదేండ్ల నాడు జూన్ 2014లో ఒక అనిశ్చిత పరిస్థితి ఉండేది. కానీ ఈ రోజు గర్వంగా చెప్పొచ్చు. సభకు ఇచ్చిన సోషియో ఎకానమిక్ అవుట్ లుక్‌లో తెలంగాణ గొప్ప రాష్ట్రంగా ఎదిగిందని పేర్కొన్నారు. 2022 మార్చి 15న ఇదే సభలో ప్రతిపక్ష హోదాలో భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. కొత్తగా ఏర్పడిన రాష్ట్రం అయినప్పటికీ ప్రతి సంవత్సరం సంపద సృష్టిస్తున్నారు. రాష్ట్రాన్ని కరోనా అతాలకుతలం చేసినప్పటికీ ఆ దాడిని తట్టుకోని ఉత్పత్తిని, సంపదను పెంచడం జరిగిందన్నారు. అక్కడ కూర్చోగానే స్వరం మారింది. అయినప్పటికీ వారు ఇచ్చిన అవుట్ లుక్‌లోనే అన్ని విషయాలు వివరంగా చెప్పారు. ఇందులో వాస్తవాలు బయటపడ్డాయని కేటీఆర్ తెలిపారు. తెలంగాణ భారతదేశాన్ని సాదుతున్న రాష్ట్రాల్లో ఒకటి. ఉద్యమాలతో ఉదయించిన తెలంగాణ.. ఉజ్వల తెలంగాణగా ఎదుగుతుంది. ఇందులో రెండో మాట అవసరం లేదు. ఇప్పుడు ఎన్నికలు లేవు. నాలుగున్నరేండ్ల పాటు కలిసిమెలిసి పని చేసుకోవాలి. మీకు ప్రజలు అవకాశం ఇచ్చారు. డిసెంబర్ 3న చెప్పాం.. పదేండ్లు అధికారం ఇచ్చిన ప్రజలకు రుణపడి ఉంటామన్నాం. ప్రతిపక్ష పార్టీగా ఈ రాష్ట్ర ప్రజల బాగు కోరుతూ మీరు తీసుకునే నిర్ణయాత్మక నిర్ణయాలకు సహకారం అందిస్తాం అని కేటీఆర్ స్పష్టం చేశారు. మొన్న కాంగ్రెస్ సర్కార్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో.. శుష్క ప్రియాలు ..శూన్య హస్తాలు, గ్యారెంటీలకు టాటా.. లంకె బిందెల వేట, డిక్లరేషన్లు డీలా.. డైవర్షన్ల మేళా.., హామీ పత్రాలకు పాతర.. శ్వేత పత్రాల జాతర, నిరుద్యోగుల మీద నిర్బంధలు, జర్నలిస్టుల మీద దౌర్జన్యాలు, విమర్శస్తే కేసులు..ప్రశ్నిస్తే దాడులు, నేతన్నల ఆత్మహత్యలు.. ఆటో అన్నల బలవన్మరణాలు, ఓట్లకు ముందు అభయ హస్తం.. ఓట్లు పడ్డాక శూన్య హస్తం, మేనిఫెస్టోలో అరచేతిలో స్వర్గం.. బ్జడెట్‌లో మాత్రం మోచేతికి బెల్లం, మూడు తిట్లు.. ఆరు అబద్ధాలతో పొద్దున లేస్తే బట్ట కాల్చి మీద వేసే పనులు ఇందులో కనబడుతున్నాయని కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు. ప్రభుత్వ ఉద్యోగుల జీతాల విషయంలో విమర్శ కోసం విమర్శ చేయొద్దు.. మీ ప్రభుత్వంలో కూడా కొన్ని డిపార్ట్‌మెంట్‌ల ఉద్యోగులకు ఇప్పటికీ జీతాలు అందలేదని గుర్తు చేస్తూ డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్కకు బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ చురకలంటించారు. 2014లో రాష్ట్రం ఏర్పడిన సమయంలో మిగులు బడ్జెట్‌తో అప్పజెప్పితే అప్పులపాలు, అప్పులకుప్ప చేశారని కాంగ్రెస్ నేతలు అనడం సరికాదు. 2014లో రెవెన్యూ సర్ ప్లస్ రూ.369 కోట్లు. 2022-23లో రెవెన్యూ సర్‌ప్లస్ రూ.5,944 కోట్లతో ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి అప్పజెప్పాం. ఇది వాస్తవం కాదా..? మీరు ఇటీవల ప్రవేశపెట్టిన 2024 బ్జడెట్‌లో రెవెన్యూ సర్‌ప్లస్ 297 కోట్లు. తమకు రూ. 369 కోట్లతో అప్పజెప్పితే రూ.5944కోట్లతో అప్పజెప్పాం. ఇది తప్పా..? అప్పుల పాలైంది అని ఎలా అంటారు. జీతాలు ఇచ్చేందుకు అప్పులు తెస్తున్నామని ఆర్థిక మంత్రి అనడం సరికాదు అని కేటీఆర్ పేర్కొన్నారు. కరోనా మహమ్మారిని విశ్వమానవాళి ఎదుర్కోంది. 2019 చివరలో కరోనా వచ్చింది. 2020 మార్చిలో హైదరాబాద్‌కు వచ్చింది. అప్పట్నుంచి రెండేండ్ల పాటు ఆర్థిక వ్యవస్థ అతలాకుతలమైంది. అందుకే అప్పటిదాకా జీతాలు చక్కగా ఇచ్చాం. ఆ తర్వాత కొంత ఆలస్యం జరిగింది. కరోనా వల్ల ఆర్థిక సంక్షోభం జరిగింది. కరోనా వల్ల ఆర్థిక నష్టం జరిగినప్పటికీ కళ్యాణలక్ష్మి, ఆసరా పెన్షన్లు, రైతుబంధు, ఎస్సీ, ఎస్టీ డెవలప్‌మెంట్‌కు ఇచ్చే డబ్బులు ఆపొద్దని చెప్పి వాటికి ఇచ్చాం. ఉద్యోగులకు కొందరికి జీతాలు ఆలస్యంగా ఇచ్చి ఉండొచ్చు. నిన్న సిర్పూర్ కాగజ్‌నగర్ ఎమ్మెల్యే హరీశ్‌రాబు మాట్లాడుతూ.. కాంట్రాక్ట్ మెడికల్ ఆఫీసర్లకు 10 నెలలుగా జీతాల్లేవు అని చెప్పారు. విమర్శ కోసం విమర్శ చేయొద్దు. ఆలోచించండి అని కేటీఆర్ భట్టి విక్రమార్కకు సూచించారు. ప్పులు రెవెన్యూ రిసిట్స్‌కు లోబడి ఉన్నాయి. రెవెన్యూ సర్‌ప్లస్‌లో ఉన్నామంటే జీతాల కోసం అప్పులు చేసే పరిస్థితి లేదు. ఎస్‌వోటీఆర్‌లో అంటే సొంత వనరుల్లో తెలంగాణ టాప్‌లో ఉంది. దయచేసి తప్పు ప్రచారం మానుకోండి. 6 లక్షల 71 వేల కోట్ల అప్పు ఉందని దుష్ప్రచారం చేయడం సరికాదు. అప్పుల విషయంలో హరీశ్‌రావు వివరంగా మాట్లాడారు. గ్యారెంటీలు మాత్రమే ఇచ్చి వాటికి కట్టే అవసరం లేని వాటిని కూడా కలిపి బద్నాం చేసే ప్రయత్నం చేస్తున్నారు. ఆర్బీఐ గణాంకాలు నిజాలను నిగ్గు తేలస్తున్నాయి. సత్యాల మీద ముసుగులు వేయడం అంత సులభం కాదు అని కేటీఆర్ స్పష్టం చేశారు. భారతదేశంలోనే తెలంగాణ 74 శాతం డెవలప్‌మెంట్ ఎక్స్‌పెండించర్‌త్ అగ్రభాగాన ఉన్నట్లు ఆర్బీఐ లెక్కలను సోషియో ఎకానమిక్ అవుట్ లుక్‌లో కోట్ చేశారు. ఈ విషయంలో మనం చాలా స్పష్టంగా ఇతర రాష్ట్రాలతో పోల్చితే మనం చాలా బెటర్‌గా ఉన్నాం. తెలంగాణలో రూపాయిలో కమిటెడ్ ఎక్స్‌పెండిచర్ 47 పోతే 53 పైసలు అదనంగా ఉన్నాయి. కేరళలో 82 పైసలు, హర్యానాలో 81 పైసలు, పంజాబ్‌లో 79 పైసలు, వెస్ట్ బెంగాల్‌లో 69, ఏపీలో 61, రాజస్థాన్‌లో 59 పైసలు కమిటెడ్ ఎక్స్‌పెండిచర్ కింద పోతున్నాయి. జాతీయ సగటు 56 పైసలు. కమిటెడ్ ఎక్స్‌పెండిచర్‌లో అత్యల్పంగా ఉన్న రాష్ట్రాల్లో తెలంగాణ 4వ స్థానంలో ఉంది. తిమ్మినిబమ్మి చేయొద్దని సూచిస్తున్నా. వడ్డీలు, జీతాల కోసం డబ్బులు సరిపోవట్లేదని వారు మాట్లాడడం సరికాదు అని కేటీఆర్ పేర్కొన్నారు.



# తనను వదిలించుకున్నా!

- కొడుకును చూడాలని.. మాట్లాడాలని తల్లడిల్లిన తల్లి
- తుదిశ్వాస వరకు ఎదురుచూసి కన్నుమూసిన వృద్ధురాలు
- ప్రతి ఒక్కరినీ కంటతడి పెట్టించిన ఘటన

**హైదరాబాద్, ప్రజానావ:** హైదరాబాద్ – మేడ్చల్‌కి చెందిన అరవింద్ అనే వ్యక్తి అనారోగ్యంతో ఉన్న తల్లిని ఆస్పత్రికి తీసుకెళ్తానని చెప్పి బోయిన్‌పల్లిలో ఫుట్‌పాత్‌పై వదిలేసిన ఘటన ప్రస్తుత రోజుల్లో మానవ సంబంధాలు ఎంత దారుణంగా దిగజారుతున్నాయో చెప్పడానికి ఈ వార్తే నిదర్శనం. కన్న కొడుకు తనను తీసుకెళ్తాడేమో అని ఎదురుచూసిన ఆ తల్లి ఆకలితో అలమటించిన స్పృహ తప్పి పడిపోయింది. వెంటనే విషయం తెలుసుకున్న పోలీసులు గాంధీ ఆస్పత్రిలో చేర్పించారు. తుది శ్వాస విడిచేవరకూ ఆ తల్లి కొడుకుని చూడాలని, తనతో మాట్లాడాలని బెంగ పెట్టుకొని కన్నుమూసింది. ఈ ఘటన అక్కడున్న ప్రతి ఒక్కరినీ కంటితడి పెట్టించింది. దీనిపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకొని, అరవింద్ కోసం గాలిస్తున్నారు.



# 'మహోదయ'లో పోచమ్మ బోనాలు

## ఆకట్టుకున్న చిన్నారుల వేషాధారణ




**చందుర్తి, ప్రజానావ:** రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండల కేంద్రంలోని లింగంపేట గ్రామంలో బుధవారం మహోదయ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో కరస్పాండెంట్ ఏనుగుల కృష్ణ ఆధ్వర్యంలో పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు బోనాలు వండి, వివిధ వేషాధారణలో ఊరేగింపుగా పోచమ్మ ఆలయంలో అమ్మవారికి సమర్పించారు. వర్షాలు సమృద్ధిగా పడాలని అమ్మవారిని కోరుకున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు, పోతురాజుల విన్యాసాలు చూపరులను ఆకట్టుకున్నాయి. పాఠశాలల్లో ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం ద్వారా మన సంస్కృతి, సాంప్రదాయాలు, పండగలు వాటి విశిష్టతల పట్ల విద్యార్థులకు అవగాహన వస్తుందని కరస్పాండెంట్ ఏనుగుల కృష్ణ చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు ఏనుగుల రేణుక, కముటం స్వప్న, మెంగలి కవిత, పాహిమా, ప్రియాంక, విద్యార్థులు పాల్గొన్నారు.




# ఏసీబీకి చిక్కిన అవినీతి తిమింగలం


- ఆడిట్ పూర్తిచేయడంతో పాటు నోటీస్ మూసివేసేందుకు లంచం డిమాండ్
- రూ.2లక్షల తీసుకుంటూ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డ ప్రభుత్వాధికారి

**ఖైరతాబాద్, ప్రజానావ:** పంజాగుట్ట సర్కిల్–1, హైదరాబాద్ ఉప వాణిజ్య పన్నుల విభాగపు అధికారి శ్రీధర్ రెడ్డి లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు అడ్డంగా దొరికిపోయాడు. రెండు లక్షల రూపాయల లంచం డిమాండ్ చేసి తీసుకుంటుండగా అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఒక ప్రైవేట్ సంస్థకు సంబంధించిన ఆడిట్ పూర్తి చేయడానికి, తనకు ఇంతకు ముందు అందిన నోటీసును మూసివేయడానికి ఆ సంస్థ యజమాని నుంచి లంచం తీసుకుంటూ శ్రీధర్ రెడ్డి దొరికిపోయాడు. ఈ దాడులకు సంబంధించిన వివరాలను రంగారెడ్డి రేంజ్ ఏసీబీ డీఎస్పీ ఆనంద్ మీడియాకు వెల్లడించారు. ఆయన చెప్పిన వివరాల ప్రకారం.. ఉప్పల్‌కు చెందిన శ్రీకాంత్‌కు సాఫ్ట్‌వేర్ కంపెనీ ఉంది. ఆయన కంపెనీకి చెందిన ఆస్తులను మూడేళ్లకు గాను లెక్కింపు చేయించేందుకు పంజాగుట్ట సర్కిల్‌కు చెందిన స్టేట్ టాక్స్ ఆఫీసర్ శ్రీధర్‌కు దరఖాస్తు చేసుకున్నాడు. అయితే అతను సబ్‌మిట్ చేసిన ఫార్మాట్ కరెక్ట్‌గా లేదంటూ శ్రీకాంత్‌కు శ్రీధర్ షోకాజ్ నోటీసులు పంపించాడు. ఆ నోటీసుకు అన్ని డాక్యుమెంట్స్ సరిగ్గానే అందజేశామని శ్రీకాంత్ అధికారికి బదులిచ్చాడు. అయినప్పటికీ లెక్కింపు చేయాలంటే తనకు రూ.3లక్షలు లంచం ఇవ్వాలని శ్రీధర్ డిమాండ్ చేశాడు. అంత డబ్బు ఇచ్చుకోలేనని, .2 లక్షలు ఇవ్వడానికి శ్రీకాంత్ ఒప్పందం చేసుకున్నారు. లంచం ఇవ్వడం ఇష్టం లేని శ్రీకాంత్ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు సమాచారం అందించాడు. పక్కా ప్రణాళికతో అబిడ్స్ లోని కమర్షియల్ టాక్స్ కార్యాలయంలో రూ.2 లక్షలు లంచం తీసుకుంటుండగా శ్రీధర్‌ను ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. అతనిపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

# సరయూ నదిలో తెలంగాణ యువతి గల్లంతు

- భారీ వర్షాల నేపథ్యంలో ఒక్కసారిగా పెరిగిన వరద
- విషయాన్ని కేంద్ర మంత్రుల దృష్టికి తీసుకెళ్లిన కుటుంబికులు





**జనగామ, ప్రజానావ:** ఉత్తరప్రదేశ్ రాష్ట్రం అయోధ్యలోని సరయూ నదిలో జనగామకు చెందిన యువతి గల్లంతయ్యింది. జిల్లా కేంద్రానికి చెందిన తాళ్లపల్లి నాగరాజు, అతని సోదరుడి కుటుంబానికి చెందిన 15 మంది రెండురోజుల కిందట అయోధ్యకు వెళ్లారు. రామ మందిరంతో సహా స్థానిక ఆలయాలను సందర్శించారు. సోమవారం ఉదయం 8 గంటలకు నదీ స్నానం చేసేందుకు సరయూ నదిలో లక్ష్మణ్ ఘాట్‌కు వెళ్లారు. అయితే, భారీ వర్షాల నేపథ్యంలో పై నుంచి ఒక్కసారిగా వరద నీటిని వదలడంతో ఘాట్‌పై వరకు వరద ఉప్పొంగింది. దాంతో ఒక్కసారిగా ఐదుగురు నీటిలో పడిపోయారు. ఇందులో నలుగురు సురక్షితంగా ఒడ్డుకు చేరుకోగా, తేజస్విని అనే యువతి మాత్రం వరద నీటిలో కొట్టుకుపోయింది. ఇప్పటివరకు బాలిక ఆచూకీ దొరకలేదని కుటుంబీకులు వాపోయారు. విషయాన్ని కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ దృష్టికి తీసుకెళ్లగా.. యూపీ అధికారులతో మాట్లాడినా ఫలితం లేకుండాపోయింది. బాలిక ఆచూకీ కోసం కుటుంబీకులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. బాలిక జాడ కోసం లక్ష్మణ్ ఘాట్ వద్దే పడిగాపులు పడుతున్నారు. తేజస్విని స్థానిక ఏబీవీ కళాశాలలో ఇంటర్ సెకండియర్ చదువుతున్నది.



ఆర్థిక ఇబ్బందులు, కుటుంబ సమస్యలను అధిగమించి ఛార్టెడ్ అకౌంట్ (సీఏ)ను పూర్తిచేసిన మౌనిక రెడ్డితో పాటు ఆమె తల్లిదండ్రులను పీజేఆర్ ఫౌండేషన్ చైర్మన్, ఖైరతాబాద్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, కార్పొరేటర్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, పీ. విజయా రెడ్డి బుధవారం సత్కరించారు. మహా భారత్ నగర్‌కు చెందిన మౌనిక తండ్రి ఆటోడ్రైవర్. మురికి వాడ ప్రాంతమైన మహాభారత్‌నగర్ నుంచి మౌనికరెడ్డి ఆణిముత్యంగా మెరిసిందని విజయా రెడ్డి కొనియాడారు. ఈ కార్యక్రమంలో డా. నిమ్మ బాబూరావు, కాంగ్రెస్ పార్టీ నేతలు కరాటే రమేశ్, సత్యనారాయణ, పార్వతి, సలీం తదితరులు పాల్గొన్నారు.

– ఖైరతాబాద్, ప్రజానావ






# చిన్నారిపై లైంగిక దాడి, హత్య కేసులో నిందితుడికి ఉరి

- సంచలన తీర్పు వెలువరించిన తెలంగాణ హైకోర్టు

**హైదరాబాద్ బ్యూరో, ప్రజానావ:** రంగారెడ్డి జిల్లా నార్సింగి పీఎస్ పరిధిలో జరిగిన అత్యాచారం, హత్య కేసులో రాష్ట్ర హైకోర్టు సంచలన తీర్పును వెలువరించింది. మూడేళ్ల కిందట రంగారెడ్డి కోర్టు ఇచ్చిన తీర్పును సమర్థిస్తూ దినేష్ కుమార్ అనే నిందితుడికి హైకోర్టు ఉరిశిక్షను ఖరారు చేస్తూ తీర్పునిచ్చింది. వాస్తవానికి 2017లో నార్సింగి ఠాణా పరిధిలో నాలుగున్నరేళ్ల చిన్నారిపై లైంగిక దాడికి, హత్య కేసులో 2021లో రంగారెడ్డి కోర్టు ఈ కేసులో నిందితుడైన దినేష్ కుమార్‌ను దోషిగా తేలుస్తూ ఉరిశిక్షను ఖరారు చేసింది. అయితే, నిందితుడు కోర్టు తీర్పును హైకోర్టులో సవాల్ చేశారు. ఈ మేరకు కేసును విచారించిన హైకోర్టు.. దినేష్‌కు విధించిన ఉరిశిక్ష సబబేనంటూ బుధవారం తీర్పును ఇచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కేసు వివరాల్లోకి వెళ్తే.. అల్కాపురి టౌన్‌షిప్‌లోని ఆర్యమిత్ర కార్మిక శిబిరంలో ఒడిశాకు చెందిన భార్యభర్తలు పని చేసుకుంటూ జీవనం కొనసాగించేవారు. మధ్యప్రదేశ్ బాలాఘాట్ జిల్లాకు చెందిన దినేష్ అనే వ్యక్తి అక్కడే సెంట్రింగ్ పని చేసుకుంటూ ఉండేవాడు. ఒడిశా దంపతులతో చనువుగా ఉండేవాడు. ఈ క్రమంలోనే 2021, డిసెంబర్ 12న ఇంటి ఎదుట ఆడుకుంటున్న ఆ దంపతుల కూతురుకు చాకెట్ల ఆశ చూపించి నిర్జన ప్రదేశానికి తీసుకెళ్లాడు. ఆ తర్వాత బాలికపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఈ విషయాన్ని అందరికీ చెబుతుందనే భయంతో అక్కడే బండరాయితో మోదీ హత్య చేశాడు. చిన్నారి కనిపించకపోవడంతో తల్లిదండ్రులు ఇంటి చుట్టుపక్కలతో పాటు పరిసర ప్రాంతాల్లో వెతికారు. ఆ తర్వాత పోలీసులను ఆశ్రయించారు. ఆ తర్వాత పోలీసుల విచారణలో చివరిసారిగా బాలిక దినేష్‌తో కనిపించిందని తేలింది. ఆ తర్వాత పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకొని తమదైన శైలిలో విచారించగా.. నేరాన్ని అంగీకరించాడు. దాంతో అతడిపై లైంగిక దాడి, హత్యతో పాటు పోక్సో యాక్ట్ కింద కేసు నమోదు చేశారు. కేసులో అన్ని సాక్ష్యాధారాలను సేకరించి కోర్టులో అభియోగపత్రాలను రంగారెడ్డి కోర్టుకు సమర్పించారు. నేరస్థుడికి ఉరి శిక్ష విధించాలని అప్పటి పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాజిరెడ్డి వాదనలు వినిపించారు. సాక్ష్యాధారాలను పరిశీలించిన కోర్టు నిందితుడికి ఉరిశిక్షతో పాటు రూ.వెయ్యి జరిమానా విధిస్తూ తీర్పును వెలువరించింది. కోర్టు తీర్పును హైకోర్టు సవాల్ చేయగా.. దిగువ కోర్టు తీర్పును సమర్థిస్తూ ఉరిశిక్షను ఖరారు చేసింది.




# ప్రజాపాలన అంటే ఇదే

## రేవంత్ ప్రభుత్వానికి జిల్లా సాంస్కృతిక సారథి ఉద్యోగుల సంఘం కృతజ్ఞత

**సిరిసిల్ల, ప్రజానావ:** తెలంగాణ ప్రత్యేక ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన 583 మంది కళాకారులకు గత ప్రభుత్వం ఉద్యోగాలిచ్చి గౌరవ వేతనం అందించిన విషయం తెలిసిందే. తాజాగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం వీరందరికీ 30శాతం పీఆర్సీ పెంచి రూ.24,514 ఉన్న వేతనాన్ని రూ.31,868కి పెంచింది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వేతనాలు పెంచి కళాకారుల కుటుంబాల్లో వెలుగులు నింపిందని, ప్రజాపాలన అంటే ఎలా ఇదేనని, కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పినట్లే చేసి చూపుతుందని తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా సాంస్కృతిక సారథి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఎడమల శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు జూపల్లి కృష్ణారావు, ఉత్తమ్‌కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపింది. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు శ్రీరాముల రామచంద్రం, సీనియర్ సారథి కళాకారుడు ఆకునూరి దేవయ్య, గడ్డం దేవయ్య, గడ్డం శ్రీనివాస్, వేములవాడ టీమ్ లీడర్ పొత్తూరి రాజు, ప్రధాన కార్యదర్శి వంతడ్పుల ఝాన్సీ, పూడూరు సంజీవ్, కిన్నెర శ్రీలత, అనుముల శిరీష, అంతడ్పుల లావణ్య పాల్గొన్నారు.

### అదనపు కట్నం కోసం వేధించిన

# వ్యక్తికి జైలు, జరిమానా

**సిరిసిల్ల/గంభీరావుపేట్, ప్రజానావ:** అదనపు కట్నం కోసం భార్యను వేదించిన భర్తకు ఏడాదిన్నర జైలు శిక్షతో పాటు రూ. వెయ్యి జరిమానా విధిస్తూ సిరిసిల్ల మొదటి ప్రథమ శ్రేణి న్యాయమూర్తి సృజన బుధవారం తీర్పు వెల్లడించినట్లు గంభీరావుపేట ఎస్ఐ రామ్మోహన్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ కోనరావుపేట మండలం మల్కపేట గ్రామానికి చెందిన కుంట నాగరాజుకు గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేటకు చెందిన వసంతతో 2005లో వివాహం జరిగింది. కొంతకాలం వీరి కాపురం సజావుగా జరిగింది. వీరికి ఇద్దరు అమ్మాయిలు సంతానం. కొన్నాళ్లుగా అదనపు కట్నం తీసుకురావాలని నాగరాజు భార్యను వేధింపులకు గురిచేస్తున్నాడు. 2009లో నాగరాజు భార్య వసంత గంభీరావుపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు నాగరాజుపై కేసు నమోదు చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. ప్రాసిక్యూషన్ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ యమగంటి సతీష్ గౌడ్ వాదించగా, గంభీరావుపేట ఎస్ఐ , సీఎంస్ ఎస్ఐ రవీందర్ నాయుడు, కోర్టు కానిస్టేబుల్ జనార్దన్ రెడ్డి ఏడుగురు సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టారు. నాగరాజుకు న్యాయమూర్తి ఏడాదిన్నర జైలు శిక్షతో పాటు రూ.వెయ్యి జరిమానా విధిస్తూ తీర్పునిచ్చినట్లు ఎస్ఐ తెలిపారు.



# వట్టెంలలో మీకోసం కార్యక్రమం

- ముఖ్య అతిథిగా హాజరైన ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి
- ట్రాఫిక్ నియమాలు, గల్ఫ్ ఏజెంట్ల మోసాలు, కొత్త చట్టాలపై అవగాహన

**వేములవాడ, ప్రజానావ:** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం వట్టెంలలో బుధవారం పోలీసులు మీకోసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రజలకు రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ నియమాలు, గల్ఫ్ ఏజెంట్ల మోసాలు, సైబర్ మోసాలు, మహిళా చట్టాలు, షీ టీమ్, నూతన చట్టాలపై అవగాహన కల్పించడంతో పాటు సీసీ కెమెరాల ఆవశ్యకతను వివరించారు. అనంతరం మాట్లాడుతూ ఇటీవలి కాలంలో సైబర్ నేరాలు విపరీతంగా పెరిగాయని, మాయ మాటలు నమ్మి మోసపోవద్దని, ఎవరైనా మోసపోతే వెంటనే 1930 నెంబర్‌కి ఫిర్యాదు చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, దీనివల్ల గ్రామం లో ఏ సంఘటన జరిగిన వెంటనే తెలుస్తోంద న్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించాలని గ్రామస్థులను కోరారు. వాహనదారులు తాగి డ్రైవింగ్ చేయొవద్దని, లైసెన్స్ లేకుండా వాహనాలు నడపవద్దన్నారు. హెల్మెట్ ఆవశ్యకత గురించి వివరించారు. గ్రామాల్లో అనుమానాస్పదంగా ఎవరైనా సంచరిస్తే తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు వివరించారు. గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్నా పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించాలని సూచించారు. 100 నెంబర్‌కు ఫోన్ చేస్తే క్షణాల్లో పోలీసులు మీ వద్దకే వస్తారని చెప్పారు. కార్యక్రమంలో సీఐ శ్రీనివాస్, ఎస్ఐ మారుతి పాల్గొన్నారు.

### హమాస్ చీఫ్

# దారుణ హత్య

**టెహ్రాన్:** ఇరాన్ రాజధాని టెహ్రాన్‌లో దిగ్భ్రాంతికర సంఘటన చోటు చేసుకుంది. ఇస్లామిక్ రెసిస్టెన్స్ మూమెంట్.. హమాస్ రాజకీయ విభాగం అధినేత ఇస్మాయిల్ హనియా దారుణహత్యకు గురయ్యారు. ఇస్మాయిల్‌తో పాటు ఆయన వ్యక్తిగత అంగరక్షకుడొకరు దుర్మరణం పాలయ్యారు. టెహ్రాన్‌లో అర్ధరా త్రి దాటిన తరువాత ఈ ఉదంతం చోటు చేసుకుం ది. ఇస్మాయిల్ బస చేసిన ఓ భవనంపై గుర్తు తెలియని వ్యక్తులు భీకర దాడికి దిగారు. ఈ దాడిలో ఆయనతో పాటు బాడీగార్డ్ మరణించారు. ఈ విషయాన్ని ఇరాన్, హమాస్ సంస్థ ధృవీకరిం చాయి. ఈ దాడి వెనుక ఇజ్రాయిల్ ప్రమేయం ఉందని ఆరోపించాయి. ఇరాన్ కొత్త అధ్యక్షుడిగా ఎన్నికైన మసౌద్ పెజెష్కియాన్ ప్రమాణ స్వీకారోత్స వంలో పాల్గొనడానికి ఇస్మాయిల్.. ఇటీవలే టెహ్రాన్‌కు వచ్చారు. స్థానికంగా హై సెక్యూరిటీ జోన్ ప్రాంతంలో ఉండే ఓ భవనంలో బస ఏర్పాటు చేసింది టెహ్రాన్ ప్రభుత్వం. ఆయనతో పాటు హమాస్ ప్రతినిధులు కొందరు ఇక్కడే ఉంటోన్నా రు. మంగళవారం అర్ధరాత్రి దాటిన తరువాత ఈ భవనంపై కొందరు దాడికి పాల్పడ్డారు. యథేచ్ఛగా కాల్పులు జరిపారు. ఇస్మాయిల్‌ను టార్గెట్‌గా చేసు కుని ఈ దాడులు సాగాయి. ఈ ఘటనలో ఆయన తో పాటు అంగరక్షకుడు మరణించాడు. ఈ విష యాన్ని ఇరాన్ ప్రభుత్వం, హమాస్, ఇస్లామిక్ రివాల్యూషనరీ గార్డ్ కార్ప్స్ నిర్ధారించాయి. ఇస్మాయిల్ నివసిస్తోన్న భవనంపై చోటు చేసుకున్న దాడిలో ఆయనతో పాటు బాడీగార్డ్ వీరమరణం పొందినట్లు ఇస్లామిక్ రివాల్యూషనరీ గార్డ్ కార్ప్స్ వెల్లడిరచింది. ఈ దాడి వెనుక గల కారణాలు ఇంకా తెలియరావట్లేదని, దీనిపై సమగ్ర దర్యాప్తు జరుపుతున్నామని ఐఆర్జీసీ పేర్కొంది.

### స్వశక్తి రుణాలతో మహిళలు

# ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

## జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**సిరిసిల్ల, ప్రజానావ:** ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద స్వశక్తి మహిళా సంఘాలకు అందించే రుణాలతో మహిళలు ఆదాయ వనరులను సృష్టించి, ఆర్థికంగా అభివృద్ధి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఇందిరా మహిళా శక్తి ద్వారా మహిళలకు ఆదాయ వనరులు కల్పన దిశగా ప్రభుత్వం రూపొందించిన పలు ప్రణాళికలను జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ముందుగా వివరించారు. ప్రతి యూనిట్ ఏర్పాటు తీసుకోవాల్సిన చర్యలు, దీని వల్ల కలిగే లాభాలను తెలిపారు. రాబోయే ఐదేళ్లలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మహిళా సంఘాలకు దాదాపు లక్ష కోట్ల రూపాయల రుణాలు అందజేసి ఆర్థికంగా వారిని బలోపేతం చేయాలని ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని రూపొందించిందని చెప్పారు. ప్రస్తుత సంవత్సరం జిల్లాలో ఉన్న మహిళా సంఘాలకు రూ.500 కోట్ల రుణాలు అందజేయడం లక్ష్యంగా పెట్టుకున్నామని, స్వశక్తి మహిళా సంఘాలకు అందించే రుణాలను చిన్నచిన్న వ్యాపార యూనిట్ల ఏర్పాటుకు వినియోగించాలని కలెక్టర్ తెలిపారు. మహిళలు తమకు అందే రుణాలను వినియోగించి ఆదాయ వనరులను సృష్టించుకోవాలని కలెక్టర్ సూచించారు. మహిళా సంఘాలకు వివిధ వ్యాపారాల ఏర్పాటు పట్ల అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం అవసరమైన ఏర్పాట్లు చేసిందని అన్నారు. పాడి పశువులు, కుట్టు మిషన్ కేంద్రాలు, మీ సేవా కేంద్రాలు, కుటీర పరిశ్రమలు, పౌల్ట్రీ, ఆహార శుద్ధి కేంద్రాలు కష్టం హైరింగ్ సెంటర్స్, మొబైల్ ఫిష్ రిటైల్ అవుట్‌లెట్స్, మిల్క్ పార్లర్స్, క్యాంటీన్లు, ఈవెంట్ మేనేజ్‌మెంట్, ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్‌మెంట్ వంటి రంగాల్లో మహిళలు వ్యాపార యూనిట్ల ఏర్పాటుకు అవసరమైన సలహాలు ఇతర సహాయ సహకారాలను జిల్లా యంత్రాంగం అందిస్తుందని అన్నారు. ప్రస్తుత సంవత్సరం మన జిల్లాలో మహిళా సంఘాల ద్వారా 1800, ఈడీ ఎస్సీ కార్పొరేషన్ ద్వారా మరో 600 పాడి పశువుల యూనిట్ ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేశామని, కరీంనగర్ మిల్క్ డెయిరీ యూనిట్ తో వీరిని సమన్వయం చేస్తామని, ఆసక్తి అర్హత కలిగిన మహిళా సంఘాల ద్వారా వీటిని ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేషాద్రి, అదనపు డీఆర్డీఓ శ్రీనివాస్, జిల్లా సమైక్య అధ్యక్షురాలు సరిత, డీఓ కరీంనగర్ డెయిరీ డా.జయకర్, పశుసంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, ఈడీ ఎస్సీ కార్పొరేషన్ స్వప్న, డీడీఎం నాబార్డ్ దిలీప్, లీడ్ బ్యాంక్ మేనేజర్ మల్లికార్జున్, జీఎం ఇండస్ట్రీస్ భారతి, పీడీఎఫ్ శ్రీనివాస్, జోనల్ మేనేజర్ శ్రీనిధి రవికుమార్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# నిందితులు నేర ప్రవృత్తిని మార్చుకోవాలి

- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్
- గంజాయి, దొంగతనం కేసుల్లో పట్టుబడిన వారికి గంభీరావుపేట పీఎస్‌లో కౌన్సెలింగ్

**గంభీరావుపేట్, ప్రజానావ:** పలు కేసుల్లో నిందితులుగా ఉన్న వారు నేర ప్రవృత్తిని మార్చుకోవాలని, లేదంటే హిస్టరీ షీట్స్, పీడీయాక్ట్ కేసులు నమోదు చేస్తామని ఎస్పీ అఖిల్ మహాజన్ హెచ్చరించారు. బుధవారం ఆయన గంభీరావుపేట్ పోలీస్‌స్టేషన్‌ను సందర్శించారు. గతంలో గంజాయి, దొంగతనం కేసుల్లో పట్టుబడిన వారికి స్టేషన్ పరిధిలో కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గతంలో జిల్లాలో గంజాయి, దొంగతనం కేసులలో ఉన్న పాత నేరస్థులపై నిత్యం పోలీస్ నిఘా ఉంటుందని, వారు తమ నేర ప్రవృత్తిని మార్చుకొని సత్ప్రవర్తనతో మేధాగాలని సూచించారు. జిల్లావ్యాప్తంగా గంజాయి నియంత్రణకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టామని, గంజాయి అరికట్టేందుకు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నామని చెప్పారు. గంజాయి పరీక్షలు నిర్వహించేందుకు అన్ని పోలీస్‌స్టేషన్ల పరిధిలో అవసరమైన కిట్లు అందుబాటులో ఉన్నాయని, డ్రంకెన్ డ్రైవ్ తరహాలో గంజాయి కిట్లతో తనిఖీలు చేస్తున్నామన్నారు. గంజాయి పాజిటివ్ వచ్చిన వారి నుంచి సరఫరా దారులను పట్టుకుంటున్నామని తెలిపారు. అనంతరం గంభీరావుపేట్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసి, రికార్డులను పరిశీలించారు.

**బాధితుల ఫిర్యాదుపై తక్షణం స్పందించాలి**

ప్రజా ఫిర్యాదుల్లో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరించాలని ఎస్పీ సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో రోజు ఎన్ని బ్లూ కోల్ట్స్, పెట్రో కార్స్ విధులు నడుస్తున్నాయని అడిగి తెలుసుకొని, డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలన్నారు. సిబ్బంది తమకు కేటాయించిన గ్రామాలకు సంబంధించిన పూర్తి సమాచారం అందరి వద్ద ఉండాలని, గ్రామాల్లో ఎలాంటి సంఘటనలు జరిగినా పై అధికారులకు తక్షణమే తెలియజేయాలని సూచించారు. ఎస్పీ వెంట డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సీఐ శ్రీనివాస్, ఎస్ఐ రామ్మోహన్, సిబ్బంది పాల్గొన్నారు.



# డీసీహెచ్‌ఎస్‌గా పంతగాని పెంచలయ్య

**సిరిసిల్ల, ప్రజానావ:** రాజన్న జిల్లాలోని ఆసుపత్రుల సమన్వయ అధికారిగా ప్రముఖ వైద్య నిపుణుడు డా. పంతగాని పెంచలయ్య బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రధాన ఆసుపత్రిలో బాధ్యతలు స్వీకరించారు. పెంచలయ్య సర్జన్‌గా మంచి గుర్తింపు పొంది, రికార్డు స్థాయిలో ఆపరేషన్లు చేసిన అనుభవం కలిగి ప్రజల్లో ఆదరణ పొందారు. ఈ సందర్భంగా పెంచలయ్య మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన, పారదర్శకమైన వైద్యసేవలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం ఆసుపత్రి సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. అంతకుముందు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝాను పెంచలయ్య మర్యాదపూర్వకంగా కలిశారు.

### పార్లమెంట్‌లో కులాల ప్రస్తావన

# తీసుకురావడం సరైంది కాదు

- రాహుల్ గాంధీని అవమానించేందుకే అనురాగ్ ఠాకూర్ మాట్లాడారు
- కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే విస్మయం

**న్యూఢిల్లీ:** లోక్‌సభలో కాషాయ నేతలు కులాల ప్రస్తావన తీసుకు రావడంపై కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే విస్మయం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ కులంపై బీజేపీ ఎంపీ అనురాగ్ ఠాకూర్ వ్యాఖ్యలు పెనుదుమారం రేపిన క్రమంలో ఈ వ్యవహారంపై ఖర్గే స్పందించారు. పార్లమెంట్‌లో కులాల ప్రస్తావన సరైంది కాదని, రాహుల్ గాంధీని అవమానించేందుకే అనురాగ్ ఠాకూర్ మాట్లాడారని, ఇది సరైంది కాదని చెప్పారు.ఎంతోమంది సీనియర్ బీజేపీ నేతలు కులాంతర వివాహాలు చేసుకున్నారని, ఈ విషయం వారు గుర్తెరగాలని అన్నారు. ముందు మీరు అద్దంలో చూసుకుని ఇతరుల గురించి మాట్లాడాలని కాషాయ నేతలకు ఖర్గే హితవు పలికారు. అనురాగ్ ఠాకూర్ అపరిపక్వతతో మాట్లాడితే దాన్ని ప్రధాని మోదీ ట్వీట్ చేయాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు.పలువురు బీజేపీ నేతలు కులాంతర, మతాంతర వివాహాలు చేసుకున్నారు..వారు ప్రతిఒక్కరి కులం గురించి అడుగుతారా..? ఇది తప్పని, దీన్ని తాను తీవ్రంగా ఖండిస్తున్నానని ఖర్గే పేర్కొన్నారు. ప్రధాని మోదీ ట్వీట్‌ను కూడా తాను ఖండిస్తున్నానని చెప్పారు. ఎక్కడ మాట్లాడాలి, దేన్ని సమర్థించాలనేది ప్రధాని మోదీ తెలుసుకోవాలని హితవు పలికారు. ఈ విషయం పక్కనపెట్టి సెంటిమెంట్లను రగిలించేందుకు ప్రధాని మోదీ



ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. పార్లమెంట్‌లో దీన్ని అనుమతించరాదని ఖర్గే స్పష్టం చేశారు.

# సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

## మున్సిపల్ చైర్‌పర్సన్ మాధవి రాజు

**వేములవాడ, ప్రజానావ:** సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని వేములవాడ మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి రాజు సూచించారు. వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో బుధవారం ఆమె అధ్యక్షతన మున్సిపల్ అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వర్షాకాలంలో భాగంగా పట్టణ ప్రజలు సీజనల్ వ్యాధులకు గురికాకుండా ఉండేందుకు మున్సిపల్ తరపున చేయాల్సిన ఏర్పాట్లపై ఆరా తీయడంతో పాటు పలు జాగ్రత్తలు చేపట్టాలని అధికారులకు సూచించారు. లోతట్టు ప్రాంతంలో నివసిస్తున్న ప్రజల సమస్యలతో పాటు వర్షం కారణంగా దెబ్బతిన్న రోడ్లను మరమ్మతులు పనులపై చర్చించారు. ఆగస్టు15 స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రజలతో పాటు విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందించేలా వేములవాడ పట్టణంలోని అన్ని ప్రధాన కూడళ్లలో రూ.5 లక్షల నిధులతో మైకులు ఏర్పాటు చేయాలని పాలకవర్గ సభ్యులతో చర్చించి, ఆమోదం తెలిపినట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ పేర్కొన్నారు. ఇప్పటికే వార్డుల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రతి మంగళ, శుక్రవారం మున్సిపల్ సిబ్బందితో డ్రైడే కార్యక్రమాన్ని చేపట్టి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. మున్సిపల్ శానిటేషన్ సిబ్బందితో వార్డుల్లో పేరుకపోయిన పిచ్చిమొక్కలు, చెత్తాచెదారాన్ని ఎప్పటికప్పుడు తొలగించేలా ఆదేశాలిచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో కమిషనర్ అన్వేష్, వైస్ చైర్మన్ బింగి మహేశ్, పాలకవర్గ సభ్యులు, కోఆప్షన్ సభ్యులు, డీఈ తిరుపతి, ఏఈ నరసింహ స్వామి, టీపీఓ అన్సార్, మేనేజర్ సంపత్ రెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ కిరణ్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్లాన్ మార్చేస్తున్న సమంత..

సమంత ప్లానింగ్ ఏంటో ఎవరికీ అర్థం కావట్లేదు. అనారోగ్యంగానే ఉన్నారా అంటే అదేం లేదు.. ఈ మధ్య సోషల్ మీడియాలో బాగానే యాక్టివ్ అయ్యారు.. పైగా ఫోటోషూట్స్‌తోనూ బిజీ అయ్యారు. పైగా ఈ మధ్యే ఓ సైన్ కూడా చేసారు. కానీ ఎక్కడో తెలియని ఓ చిన్న గ్యాప్ మాత్రం మెయింటేన్ చేస్తున్నారు స్యామ్. మరి అది తీరేదెప్పుడు..? మునపట్లా బిజీ అయ్యేదెప్పుడు..? ఖుషీ తర్వాత మళ్లీ స్క్రీన్ మీద కనిపించలేదు సమంత. ఆ మధ్య తన పుట్టిన రోజు నాడు మా ఇంటి బంగారం అనౌన్స్ చేసారు ఈ బ్యూటీ. సమంత ప్లానింగ్ ఏంటో ఎవరికీ అర్థం కావట్లేదు. అనారోగ్యంగానే ఉన్నారా అంటే అదేం లేదు.. ఈ మధ్య సోషల్ మీడియాలో బాగానే యాక్టివ్ అయ్యారు.. పైగా ఫోటోషూట్స్‌తోనూ బిజీ అయ్యారు. పైగా ఈ మధ్యే ఓ సైన్ కూడా చేసారు. కానీ ఎక్కడో తెలియని ఓ చిన్న గ్యాప్ మాత్రం మెయింటేన్ చేస్తున్నారు స్యామ్. మరి అది తీరేదెప్పుడు..? మునపట్లా బిజీ అయ్యేదెప్పుడు..? ఖుషీ తర్వాత మళ్లీ స్క్రీన్ మీద కనిపించలేదు సమంత. ఆ మధ్య తన పుట్టిన రోజు నాడు మా ఇంటి బంగారం అనౌన్స్ చేసారు ఈ బ్యూటీ. కానీ దాని షూటింగ్ అప్‌డేట్ ఇప్పటి వరకు ఏం లేదు. మ-రోవైపు ఈ మధ్యే మమ్ముట్టితో ఓ సైన్ చేసారు. గౌతమ్ మీనన్ దర్శకత్వంలో ఈ తెరకెక్కుతుంది. ఇకపై గ్యాప్ తీసుకోకూడదని ఫిక్సైపోయారు స్యామ్. కొన్ని రోజులుగా కేవలం యాడ్స్ మాత్రమే చేస్తున్నారు సమంత. అది కూడా సౌత్ కాదు.. బాలీవుడ్ నటులతోనే కమర్షియల్స్‌లో నటిస్తున్నారు. ఓ వైపు గౌతమ్ మీనన్ చేస్తూనే.. మరోవైపు వరసగా వెబ్ సిరీస్‌లకు సైన్ చేస్తున్నారు సమంత. రాజ్ డికే దర్శకత్వంలోనే సిటాడెల్ పూర్తైన తర్వాత.. రక్త్ బ్రహ్మాండ్‌కు ఓకే చెప్పారు సమంత. ఇది ఫాంటసీ యాక్షన్ వెబ్ సిరీస్. రక్త్ బ్రహ్మాండ్‌తో పాటు మరో రెండు వెబ్ సిరీస్‌లు స్యామ్ ఒప్పుకున్నారని తెలుస్తుంది. మ్యాటర్ ఏదైనా.. ఇకపై గ్యాప్ తీసుకోకూడదు అనేది సమంత ప్లాన్. అందుకే వరసగా కథలు వింటూనే ఉన్నారీమె. ఈ క్రమంలోనే తనకి నచ్చిన ప్రాజెక్ట్స్ ఫైనల్ చేస్తున్నారు. అయితే వెబ్ సిరీస్‌లు మాత్రమే చేస్తుండటం చూస్తుంటే.. లు చేస్తారా లేదా అనే అనుమానాలు అయితే ఫ్యాన్స్‌లో వస్తున్నాయి.



# ప్రభాస్‌ను కొత్తగా చూపిస్తున్న మారుతి..



వరసగా ఫాంటసీ డ్రామాలు, భారీ యాక్షన్ థ్రిల్లర్స్ చేస్తున్న ప్రభాస్‌తో మారుతి ఎలాంటి చేస్తున్నారు..? ఒకప్పట్లా డార్లింగ్ వేషాలు వేయిస్తున్నాడా లేదంటే ఈయన కూడా ఏదైనా విజువల్ వండర్ ప్లాన్ చేస్తున్నారా..? అసలు రాజా సాబ్ ఎలా ఉండబోతుంది..? ఎప్పుడు విడుదల కాబోతుంది..? ఇవన్నీ ఒక్క టీజర్‌తో క్లారిటీ ఇచ్చేసారు మారుతి అండ్ టీం. బాహుబలి తర్వాత ప్రభాస్‌తో రెగ్యులర్ లు చేయడమే మరిచిపోయారు దర్శకులు. వరసగా ఫాంటసీ డ్రామాలు, భారీ యాక్షన్ థ్రిల్లర్స్ చేస్తున్న ప్రభాస్‌తో మారుతి ఎలాంటి చేస్తున్నారు..? ఒకప్పట్లా డార్లింగ్ వేషాలు వేయిస్తున్నాడా లేదంటే ఈయన కూడా ఏదైనా విజువల్ వండర్ ప్లాన్ చేస్తున్నారా..? అసలు రాజా సాబ్ ఎలా ఉండబోతుంది..? ఎప్పుడు విడుదల కాబోతుంది..? ఇవన్నీ ఒక్క టీజర్‌తో క్లారిటీ ఇచ్చేసారు మారుతి అండ్ టీం. బాహుబలి తర్వాత ప్రభాస్‌తో రెగ్యులర్ లు చేయడమే మరిచిపోయారు దర్శకులు. ఆయన డేట్స్ ఇస్తే చాలు.. భారీ యాక్షన్ లు లేదంటే లార్జర్ దెన్ లైఫ్ కారెక్టర్లు చేయిస్తూ ఒకప్పటి డార్లింగ్‌ను మర్చిపోయేలా చేసారు దర్శకులు. మధ్యలో రాధే శ్యామ్‌లో లవర్ బాయ్‌లా కనిపించినా.. అందులోనూ భారీగా విజువల్ ఎఫెక్ట్స్ జొప్పించారు దర్శకుడు రాధాకృష్ణ కుమార్. సాహో, ఆదిపురుష్, సలార్, కల్కి.. ఇలా ఏ తీసుకున్నా బడ్జెట్ వందల కోట్లు పక్కా. ఇలాంటి సమయంలో కాస్త రిలీఫ్ కోసం చిన్న చేయాలని అనుకున్నారు ప్రభాస్. అలా చేస్తున్నదే మారుతితో రాజా సాబ్. మిగిలిన వాటితో పోల్చినపుడు ఇది చిన్న అనిపిస్తుందేమో గానీ.. దీనికోసం కూడా 200 కోట్లు ఖర్చు చేస్తున్నారు పీపుల్ మీడియా ఫ్యాక్టరీ. ప్రతిరోజు పండగే తర్వాత మారుతి తెరకెక్కించిన మంచి రోజులొచ్చాయి, పక్కా కమర్షియల్ ఫ్లాప్ అయ్యాయి. అయినా కూడా ఆయనపై నమ్మకంతో రాజా సాబ్ ఇచ్చారు ప్రభాస్. తనకు ఇచ్చిన ఆఫర్ వాడుకుంటూ.. ప్రభాస్‌ని నెవర్ బిఫోర్ అవతార్‌లో చూపించబోతున్నారు మారుతి. తాజాగా ఈ చిత్ర గ్లింప్స్ విడుదలైంది. ఇందులో వింటేజ్ డార్లింగ్ లుక్‌లో కనిపించారు ప్రభాస్. రాజా సాబ్ హార్రర్ కామెడీ అని ముందు నుంచి ప్రచారం జరుగుతూనే ఉంది. తాజాగా టీజర్‌లో జోనర్ ఇదే కన్ఫర్మ్ చేసారు మారుతి.



# డిఫరెంట్ రోల్స్ ట్రై చేస్తున్న అలియా భట్

ప్రొఫెషనల్ కెరీర్‌లో సూపర్ ఫామ్‌లో ఉన్న అలియా భట్, కథ కోసం ఎంత కష్టమైనా రెడీ అంటున్నారు. ప్రజెంట్ రెండు ఇంట్రస్టింగ్ ల్లో నటిస్తున్న ఈ బ్యూటీ, ఆ రెండు ల కోసం స్పెషల్ ట్రైనింగ్ కూడా తీసుకుంటున్నారు. పర్సనల్ లైఫ్‌ను పక్కన పెట్టి పూర్తిగా కోసమే టైమ్ కేటాయిస్తున్నారు. ప్రస్తుతం జిగ్రా, ఆల్ఫా ల్లో నటిస్తున్నారు అలియా భట్. ఈ రెండు లేడీ ఓరియంటెడ్ మూవీసే కావటంతో ఎక్కువ టైమ్ సెట్‌లోనే గడుపుతున్నారు. ప్రొఫెషనల్ కెరీర్‌లో సూపర్ ఫామ్‌లో ఉన్న అలియా భట్, కథ కోసం ఎంత కష్టమైనా రెడీ అంటున్నారు. ప్రజెంట్ రెండు ఇంట్రస్టింగ్ ల్లో నటిస్తున్న ఈ బ్యూటీ, ఆ రెండు ల కోసం స్పెషల్ ట్రైనింగ్ కూడా తీసుకుంటున్నారు. పర్సనల్ లైఫ్‌ను పక్కన పెట్టి పూర్తిగా కోసమే టైమ్ కేటాయిస్తున్నారు. ప్రస్తుతం జిగ్రా, ఆల్ఫా ల్లో నటిస్తున్నారు అలియా భట్. ఈ రెండు లేడీ ఓరియంటెడ్ మూవీసే కావటంతో ఎక్కువ టైమ్ సెట్‌లోనే గడుపుతున్నారు. దీనికి తోడు పర్ఫెక్షన్ కోసం స్పెషల్ ట్రైనింగ్స్ కూడా తీసుకుంటున్నారు. వైఆర్ఎఫ్ స్పై యూనివర్స్‌లో భాగంగా తెరకెక్కుతున్న ఆల్ఫా మూవీలో లేడీ స్పైగా నటిస్తున్నారు అలియా. ఈ లో యాక్షన్ సీన్స్‌లో నటించేందుకు కొద్ది రోజులుగా స్టంట్స్, యాక్షన్ సీన్స్‌లో ట్రైనింగ్ తీసుకుంటున్నారు. ఫైట్ సీన్స్‌లో ప్రొఫెషనల్‌గా కనిపించేందుకు కష్టపడుతున్నారు. సెట్స్ మీద ఉన్న మరో మూవీ జిగ్రా కోసం కూడా ట్రైనింగ్ సెషన్‌లో పాల్గొంటున్నారు అలియా. ఈ లో ఓ సన్నివేశంలో బాస్కెట్‌బాల్ ఆడాల్సి రావటంతో.. ఆ ఒక్క సీన్ కోసం బాస్కెట్ బాల్ నేర్చుకుంటున్నారు.

# ప్రభుత్వానికి సినీ పరిశ్రమ సహకరించడం లేదా?

- గద్దర్ అవార్డులపై ఎందుకీ ఆలస్య స్పందన
- గద్దర్ పేరు పెట్టడం ఇష్టం లేకనేనా?
- సర్వత్రా ఇప్పుడు ఇదే చర్చ



**ఖైరతాబాద్, ప్రజానావ:** సినీపరిశ్రమ తెలంగాణ లోని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పెద్దగా పట్టించుకో వడం లేదా అన్న అనుమానాలు వస్తున్నాయి. నంది అవార్డుల స్థానంలో గద్దర్ అవార్డులను ప్రకటించినా పెద్దగ ఆస్పందన రాలేదు. మరోమారు దీనిపై ప్రశ్నించడం ఇప్పుడు చర్చనీ యాంశంగా మారింది. ఈ విషయాన్ని సీఎం రేవంత్‌రెడ్డి నేరుగానే చెప్పాను. నంది అవార్డుల కు బదులుగా గద్దర్ అవార్డులు ఇస్తామని చెప్పి నా పట్టించుకోవడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. సినీ పరిశ్రమ వైపు నుంచి ఎలాంటి ముందడుగు పడలేదని.. కనీసం సంప్రదిం చలేదని ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. వెంటనే చిరంజీవి స్పందించి ప్రొడ్యూసర్స్ కౌన్సిల్, ఫిలిం చాంబర్ ను అప్రమత్తం చేశారు. నేడో రేపో ఇండస్టీ బృందం ప్రభుత్వ పెద్దల్ని కలవొచ్చు. కానీ అసలు సమస్య అది కాదని.. రేవంత్ సినీ ఇండస్టీ నుంచి మరింత సహకా రం కోరుకుంటు న్నార న్న వాదన వినిపిస్తోంది. సిఎంను కలసి మాట్ల అఆడుతామన నిర్మాత తమ్మారెడడ్డి భరద్వాజ కూడా తెలిపారు. రేవంత్ రెడ్డి సీఎంగా బాధ్యత లు చేపట్టిన తర్వాత కొంత మంది సినీ ప్రముఖులు కలిశారు. అవన్నీ వ్యక్తి గత భేటీలు. ఇండస్టీ తరపున ఎవరూ ప్రత్యేకం గా ప్రతినిధి బృందంగా కలవలేదు. సహకారం కోరలేదు. గత ప్రభుత్వంతో ఇండస్టీ పెద్దలు ఎంతో సఖ్యతగా ఉండేవారు. అయిన దానికి కాని దానికి సపోర్టుగా సోషల్ మీడియాలో ప్రచారం చేసేవారు. ఉదాహరణకు.. మొక్కలు నాటే కార్య క్రమానికి తెలంగాణ ప్రభుత్వం పిలు పునిస్తే.. సినీ ప్రమఖులంతా మొక్కలు నాటి వాటిని సోషల్ మీడియాలో పెట్టేవారు. గొప్ప కార్యక్ర మం చేపట్టారని అభినందించేవారు. కానీ ఇప్పు డు ప్రభుత్వం పిలుపునిచ్చినా స్పందన కానరా వడం లేదు. కొద్ది రోజుల క్రితం.. సిని మా ప్రారంభానికి ముందో తర్వాతో.. డ్రగ్స్ కు వ్యతిరేకంగా సందేశం ఉండాలని రేవంత్ ప్రక టించారు. దీనిపై ఒకరిద్దరు తప్ప పెద్దగా ఎవ రూ స్పందించలేదు. సిద్దార్థ్ ఇంకా వ్యతిరేకంగా స్పందించారు. తమకు ఉన్న బాధ్యత గురించి ఆయన చెప్పాలా అన్నట్లుగా మాట్లాడారు. తర్వా త క్షమాపణలు చెప్పారు కానీ..అప్పటికే నెగెటివ్ గా వెళ్లిపోయింది. ఇండస్టీ మొత్తం ఈ అంశం పై ఓ తీర్మానం చేసి.. సీఎం నిర్ణయం ద్వారా... సమాజంలో తమ వంతు పాత్ర పోషిస్తామని సమైక్యంగా చెప్పలేకపోయారు. ఇది కూడా రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని అసహనానికి గురి చేసి ఉంటుందని అంటున్నారు. సినిమా ఇండస్ట్రీకి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పూర్తి స్థాయిలో సహకరి స్తోంది. భారీ సినిమాలు వస్తే ఎక్స్ ట్రా షోలు, టిక్కెట్ రేట్ల పెంపకం వంటి విషయాల్లో వారు అడినట్లుగానే ఉత్తర్వులు ఇస్తున్నారు. కనీసం తిప్పించుకోవడం లేదు కూడా. ఈ మాత్రం సహకారం అందే ప్రభుత్వం పట్ల ఇండస్టీ నిర్లక్ష్యంగా ఉందన్న అభిప్రాయం వినిపిస్తోంది. నంది అవార్డుల స్థానంలో గద్దర్ అవార్డులు ఇస్తామన్నారు. ఈ అవార్డులపై ఇండస్ట్రీ ఆసక్తి చూపించలేదు. బహుశా పేరు కారణం కావొచ్చ న్న వాదన ఉంది. కానీ గద్దర్ అవార్డులు అనేది గొప్పగా లేవని.. ఓ అవార్డుకు ఆ పేరు పెట్టి మిగతా మొత్తానికి నంది లేదా.. మరో ఉ న్నతమైన పేరు పెట్టాలన్న ఆలోచనను యినా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాల్సి ఉందన్న అభిప్రా యం ఉంది. అయితే అదే విషయం చర్చించవ చ్చు. కానీ అలాంటిదేమీ లేదు. తెలంగాణ ఏ ర్పాటు తర్వాత సినీ ఇండస్టీ .. ఏపీ ప్రభుత్వం లోనే ఎక్కువ సఖ్యతగా ఉంది. ఈ అంశంపై బీఆర్ఎస్ పార్టీ పెద్దలు అసంతృప్తి వ్యక్తం చేశా రు. సినిమా వాళ్లు ఇప్పటికీ ఏపీ ప్రభుత్వానికే రిపోర్టు చేస్తున్నారని మండిపడ్డారు. ఆ తర్వాత కొన్ని ఘటనలు జరిగాయి. డ్రగ్స్ కేసులు.. కొ న్ని చెరువుల ఆక్రమణలు.. రోడ్ల వెడల్పు వంటి అభివృద్ధి పనులు ఇలా వరుస పెట్టి జరగడంతో సీన్ మారిపోయింది. అంతా బీఆర్ఎస్ పెద్దలకు దగ్గరయ్యారు. అప్పట్నుంచి బీఆర్ఎస్ కు సపో ర్టుగా ఉంటూనే వచ్చారు. ఇప్పుడు కాంగ్రెస్ సర్కార్ సహకరిస్తున్నా.. అంతగా సహకారం చూపించడం లేదు. కానీ రేవంత్ కూడా గతంలో ప్రభుత్వంపై చూపించినంత ప్రేమ తన ప్రభుతవంపై చూపించాలని కోరుకుం టున్నారన్న వాదన వినిపిస్తోంది.

## మాసశివరాత్రి ఎంతో పవిత్రమైనది

(ఆధ్యాత్మికం )



**శ్రీకాళహస్తి:** ప్రతి మాసంలో పవి త్రమైన కృష్ణ పక్షంలోని చతుర్దశి రోజున మాస శివరాత్రిగా జరుపుకుంటారు. ఈ పం డుగ శివయ్యకు అంకితం చేయబడింది. శివ పార్వతులను ఆరాధించడం, శివరాత్రి రోజున ఉపవాసం చేయడం వలన భక్తులు ఆది దం పతుల నుంచి ప్రత్యేక ఆశీర్వాదాలను పొందు తారని నమ్మకం. అందువల్ల శివపార్వతుల అనుగ్రహం పొందడానికి భక్తులు మాస శివరాత్రిన ప్రత్యేక పూజలు చేస్తారు. రోజం తా ఉపవాసం ఉంటారు. ఈ ఏడాది ఆషాఢ మాస శివరాత్రి ఆగస్టు 2వ తేదీన వచ్చింది. మాస శివరాత్రి ఉపవాసం చాలా ముఖ్యమైన దిగా పరిగణించబడుతుంది. ఈ రోజున ము ఖ్యంగా అవివాహితులు శివపార్వతులను వి వాహం జరగాలనే కోరికతో పూజిస్తారు. అఖండ సౌభాగ్యం, సంతానం కలగాలని కోరుకుంటూ ఈ ఉపవాసం పాటిస్తారు. ఈ రోజున ఉపవాసం ఉన్న భక్తులకు సుఖం, శాంతి, సౌభాగ్యం లభిస్తాయి. ఈ ప్రత్యేక వ్ర తానికి కొన్ని ముఖ్యమైన నియమాలు పాటిం చాలి. ఆషాడ మాస శివరాత్రి వ్రతాన్ని పాటి స్తున్నట్లయితే.. ఈ రోజున ఏ పనులు తప్ప కుండా చేయాలి. మాస శివరాత్రి రోజున తెల్లవారుజామున నిద్రలేచి ఇంటిని బాగా శు భ్రం చేసిన తర్వాత స్నానం చేయడం మొదలై నవి చేయాలి. వీలైతే ఈ రోజున ఉపవాసం పాటించాలి. ఇప్పుడు ఏదైనా శివాలయానికి వెళ్లి ముందుగా వినాయకుడిని స్మరించుకుని దర్శనం చేసుకోండి. అనంతరం గంగాజలం తో శివునికి అభిషేకం చేయాలి. దీని తర్వాత పచ్చి పాలతో అభిషేకం చేయాలి. ఇప్పుడు సాధారణ నీటితో అభిషేకం చేయాలి. దీని కోసం నీటిలో బిల్వ పత్రాన్ని, గంధాన్ని కలిపి శివలింగానికి సమర్పించండి. అంతేకాదు భక్తుల కోరికను అనుసరిస్తూ ఇత్తడి పాత్రలో పాలు, పెరుగు, తేనె, గంగాజలం, నీరు కలిపి పంచామృతాన్ని తయారు చేసి ఈ పంచామృ తంతో శివునికి అభిషేకం చేయవచ్చు. అభిషే కం చేస్తున్నప్పుడు ఓం నమః శివాయ మం త్రం లేదా మహామృత్యుంజయ మంత్రాన్ని జపించాలి. మహిళలు పూజ సమయంలో పార్వతీ దేవికి ఆకుపచ్చ రంగు గాజులు, పసుపు, కుంకుమ, జాకెట్టు మొదలైన అలంక రణ వస్తువులను సమర్పించాలి. పార్వతీ దేవికి సింధూరాన్ని నైవేద్యంగా పెట్టిన తర్వాత పెళ్లయిన స్త్రీలు వారి నుదుటిపైన సింధురాన్ని తిలకంగా దిద్దుకోవాలి.



# వయనాడ్ విపత్తులో 163కు చేరిన మృతులు

- కొనసాగుతున్న సహాయక చర్యలు
- ఆనవాళ్ళు లేకుండాపోయిన పలు గ్రామాలు

**తిరువనంతపురం:** వయనాడ్ ప్రకృతి విపత్తులో కొందరు సురక్షితంగా బయటపడి మంగళవారం వేకువ జామున జరిగిన విధ్వంసాన్ని గుర్తు చేసుకొని వణికిపో తున్నారు. కేరళలోని వయనాడ్‌లో కొండచరియలు విరిగి పడిన ఘటనలో మృతుల సంఖ్య అంతకంతకూ పెరుగు తోంది. ఇప్పటివరకు 163 మంది చనిపోయినట్లు కేరళ వైద్యారోగ్య శాఖ బుధవారం ఉదయం తెలిపింది. మరో 91 మంది గల్లంతైనట్లు అధికారులు వెల్లడించారు. ఈ ప్రమాదంలో గాయపడిన సుమారు 191 మంది ఆసుప త్రుల్లో చికిత్స పొందుతున్నారు. వయనాడ్‌లో విపత్తు నిర్వహణ బృందాలు, సైనికులు సహాయక చర్యలు కొన సాగిస్తున్నారు. కేరళలోని వయనాడ్ జిల్లా మెప్పడి, మండక్కై, చూరాల్‌మల, అట్టామల, నూల్‌పుజా గ్రామా ల్లో సోమ, మంగళవారాల్లో భారీ వర్షాలు బీభత్సం సృష్టిం చాయి. కొండ చరియలు విరిగిపడి గ్రామాల ఆనవాళ్లు లేకుండా పోయాయి. వందల ఇళ్లు నేలమట్టమయ్యాయి. వందల మంది బురద మట్టిలో కూరుకుపోయారు. మ-రోవైపు ఈ గ్రామాల్లోని టీ, కాఫీ తోటల్లో పనిచేసే 600 మంది వలస కూలీల ఆచూకీ దొరకడం లేదని సమాచా రం. సోమవారం అర్ధరాత్రి సమయంలో గ్రామస్థులంతా నిద్రలో ఉండగా ఒక్కసారిగా కొండ చరియలు విరిగిపడ్డా యి. దీంతో కొండ ప్రాంతం విధ్వంసమైంది. ఇళ్లన్నీ నేలమట్టమయ్యాయి. బురద మట్టిలో కూరుకుపోయిన గ్రామస్థులు ఆ మట్టిలోనే కలిసిపోయారు. తొలుత మండక్కై ప్రాంతంలో కొండచరియలు విరిగిపడ్డాయి. సమాచారమందుకున్న సహాయక సిబ్బంది వెంటనే అక్కడకు వెళ్లి సహాయక చర్యలు చేపట్టారు. కొంత మంది బాధితులను సమీపంలోని చూరాల్‌మలలోని వెల్లారిమల పాఠశాలవద్ద ఏర్పాటు చేసిన సహాయక శిబిరానికి పం పించారు. మంగళవారం తెల్లవారు జామున 4.10 గంటలకు ఈ పాఠశాల సమీపంలో మరోసారి కొండచ రియలు విరిగిపడ్డాయి. దీంతో శిబిరం సహా చుట్టుపక్కల ఇళ్లు, దుకాణాలు బురదలో కూరుకుపోయాయి. అనేక వాహనాలు అందులో ఇరుక్కుపోయాయి. చూరాల్‌మల గ్రామంలోని కొంతభాగం తుడిచి పెట్టుకుపోయింది. మండక్కైలో మంగళవారం మధ్యాహ్నం మరోసారి కొం డచరియలు విరిగిపడ్డాయి. ఈ ఘటనలపై సుదర్శన్ అనే డ్రైవర్ తన అనుభవాలను వివరించారు. మంగళ వారం తెల్లవారుజామున 1.30 గంటలకు మెలకువ వచ్చింది. ఎప్పుడూ వినని నీటి ప్రవాహన శబ్దాలు వినిపించాయి. వెంటనే లేచాను. కరెంటు లేదు. చుట్టూ చీకటి అలు ముకుంది. ఇన్వర్టర్ కూడా పని చేయడం లేదు. ఇంట్లో ఉన్న పరిస్థితి చూస్తే అది నీటిలో కొట్టుకు పోయిందని అర్థమైంది. ఇంటి బయట ఉండాల్సిన నా జీపు తలుపు లు పగలగొట్టుకొని ఇంట్లోకి వచ్చేసింది. ఇంట్లో ఉన్న చాలా వస్తువులు పూర్తిగా నీట మునిగిపోయి ఉన్నాయి. రెండు అడుగులు కూడా వేయడానికి లేని పరిస్థితి ఉ ంది. ఏదోలా బయటకు వచ్చి చూస్తే మొత్తం మట్టి దిబ్బ లే కనిపించాయని అన్నారు. వాయనాడ్‌లోని చూర ల్‌మలలో ఉంటున్న సుదర్శన్ డ్రైవర్‌గా వర్క్ చేస్తున్నాడు. కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాల గురించి పొరుగు వారితో మాట్లాడుతూ ఏం జరుగుతుందో అని భయప డ్డారు. అనుకున్నట్టే ఆ రాత్రి భయానక వాతావరణం వాళ్లకు అనుభవంలోకి వచ్చింది. మొదట ముండక్కై పట్టణాన్ని కొండచరియలు ముంచేశాయి. తర్వాత చూర ల్‌మల గ్రామాన్ని కమ్మేశాయి. సుదర్శన్ భయపడింది వాళ్ల అమ్మ భవానీ కోసం. ఆమె క్యాన్సర్ రోగి. తన ఇంట్లో మరికాసేపు ఉంటే కచ్చితంగా తామూ మునిగిపోతామని గ్రహించి సుదర్శన తన తల్లిని తీసుకొని అతి కష్టమ్మీద టెర్రస్‌పైకి వెళ్లాడు. 'ఆ క్షణంలో మా అమ్మను రక్షించుకోవాలనే ఆలోచన ఒక్కటే నా బుర్రలో తిరుగు తోంది. ఎక్కడి వెళ్లాలో కూడా తెలియలేదు. మేడపై నుంచి ఆ భయానక దృశ్యాలు చూస్తూ వణికిపోయారు సుదర్శన్, వాళ్ల అమ్మ. సాయం చేసేందుకు కూడా వాళ్లకు ఎవరూ కనిపించలేదు. సాయం కోసం ఎదురు చూడటం.. వరద వస్తే కొట్టుకుపోవడంతో తప్ప వేరే దారి వాళ్లకు లేదు. 'చూరల్‌మల నది మా ఇంటి వెనుక 400 మీటర్ల దూరంలో ప్రవహిస్తుంది. మా ఇంటి చుట్టూ నదీ ప్రవాహమే కనిపిం చింద. ఇరుగు పొరుగు ఇళ్లు నీటి లో కొట్టుకు పోతున్నాయి. అప్పుడు మా అమ్మతో ఒకటే చెప్పాను. 'ఈ ప్రపంచంలో మనకు నూకలు చెల్లాయని... తర్వాత మన ఇల్లే కొట్టుకుపోవ చ్చని అన్నాను.'అని సుదర్శన గుర్తు చేసుకున్నాడు. చుట్టుపక్కల ఇళ్లు కొట్టుకు పోతున్నా.. సుదర్శన ఇల్లు మాత్రం ప్రకృతి విధ్వంసాన్ని తట్టుకొని నిలబడింది. మె-ంత్తం మూడుసార్లు కొండచరి యలు విరిగిపడినా వాళ్లు సురక్షితంగా బయటపడ్డారు. వారికి సమీపంలో ఉంటే ఓ కుటుంబంలోని 11 మంది సభ్యులు కనిపించకుండా పోయారు. తను ప్రమాదంలో ఉంటున్న సుదర్శన కొం దరిని రక్షించగలిగాడు. సాయం చేయాలని కేకలు వేసిన వారి ఇంటిపైకి నిచ్చెనతో వెళ్లి వారిని తన ఇంటి డాబా పైకి తీసుకొచ్చాడు. ఇలా 20 మందిని రక్షించాడు. సుదర్శన ఇంటితోపాటు జీవనోపాధి అయిన జీపు కూడా పోయింది. ఇప్పుడు లైఫ్‌ను మొదటి నుంచి స్టార్ట్ చేయా లని సుదర్శన్ అంటున్నాడు.

# ఉద్యోగాలపై కేటీఆర్ విమర్శలు

- కోట కోడి కథలు చెప్పొద్దని ఎద్దేవా
- విమర్శలు తిప్పికొట్టిన మంత్రి సీతక్క





**ఖైరతాబాద్, ప్రజానావ:** తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ఏడో రోజూ వాడీ వేడీగానే ప్రారంభమయ్యాయి. ద్రవ్య వినిమయ బిల్లుకుపై సభలో చర్చ సందర్భంగా కేటీఆర్ వర్సెస్ మంత్రుల మధ్య మాటల యుద్ధం కొనసాగింది. కేటీఆర్ చేసిన వ్యాఖ్యాలపై మంత్రి సీతక్క మాట్లాడుతూ.. ఇచ్చిన హామీలు ఒక్కొకటి నెరవేరుస్తున్నామని.. ప్రజలు సంతృప్తిగా ఉన్నారని.. మేము చేయకపోతే ప్రజలు బుద్ధి చెబుతారని.. ప్రతిపక్ష నేతలు కొంచం ఓపికగా ఉ ండండాలని ఆమె సూచించారు. పదేళ్లలో మీరు చేయ లేదనే మమ్ములను ఎన్నుకున్నారని, పదినెలలకూడా కా కుండానే విమర్వలు చేస్తే ఎలా అని సీతక్క నిలదీశారు. ఇంటింటికీ ఉద్యోగం పేరుతో పదేళ్లపాటు బీఆర్ఎస్ మోసం చేసిందని.. దీంతో పదేళ్ల పాటు ఓయూకు వెళ్లలేని పరిస్థితి తెచ్చుకున్నారని మంత్రి సీతక్క ఎద్దేవా చేశారు. పదేళ్లు అధికారంలో ఉన్నా.. ఎందుకు ఉ ద్యోగాలు ఇవ్వలేదని మంత్రి ప్రశ్నించారు. వారి ఉ ద్యోగాల వ్యవహారం కోట శ్రీనివాసరావు కోడి కథలా ఉందన్నారు. అశా వర్కర్లు, అంగన్‌వాడీల తల్లిదండ్రుల పింఛను గత ప్రభుత్వం తొలగించిందని, చిరుద్యోగుల తల్లిదండ్రుల పింఛను తీసేసింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ఆమె తీవ్రస్థాయిలో ఆరోపించారు. ధరణి పేరుతో పేదలకు పట్టాలు ఇవ్వకుండా ఇబ్బంది పెట్టార ని, ప్రభుత్వ వేధింపులు తట్టుకోలేకే ప్రజలు కాంగ్రెస్ పట్టం కట్టారని అన్నారామె. బీఆర్ఎస్ పాలనలో పేదలకు ఇళ్లు కూడా ఇవ్వలేదని, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగు లకు నెలలపాటు జీతాలు ఇవ్వలేదని మంత్రి సీతక్క విమర్శించారు. అయితే ఓపికగా ఉండాల్సింది మంత్రులే నని.. తాము కాదని కేటీఆర్ అన్నారు. వంద రోజులలో ఇచ్చిన హామీలు అమలు చేస్తామని ఎవరు చెప్పమన్నా రని ప్రశ్నించారు. పోస్టులు పెంచమంటే పోలీసులతో దౌర్జన్యం చేయిస్తున్నారని, సన్నాసులు గ్రూప్ టూ వాయిదా వేయమంటున్నారని సీఎం రేవంత్ రెడ్డి అవమానిస్తున్నారని, జీవో 46 సవరించి ఉద్యోగులకు న్యాయం చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. రైతు కష్టానికి ఖరీదు కట్టడమే తప్పని.. రైతు భరోసా రూ. 15వేలు ఇస్తామన్నారని.. బడ్జెట్లో ఎందుకు పెట్టలేదని నిలదీశారు. ఓట్లు లేవు కాబట్టి రైతు భరోసా ఇస్తారా? ఎత్త గొడతారా?.. రైతు డిక్లరేషన్‌లో చెప్పిన మాట నిలుపుకోవాలన్నారు. ఏకకాలంలో రుణమాఫీ చేస్తే రెండుసార్లు ప్రకటనలు ఎందుకని ప్రశ్నించారు. ఇప్పటి వరకు కేవలం రూ. 12వేలు మాత్రమే రుణ మాఫీకి ఖర్చు చేశారని కేటీఆర్ అన్నారు.

# సింధు, లక్షసేన్ ముందంజ




**పారిస్:** ఒలింపిక్స్ బ్యాడ్మింటన్ విభాగం పోటీల్లో భారత స్టార్ షట్లర్లు పి.వి.సింధు, లక్షసేన్‌లు ముందంజ వేశారు. బుధవారం జరిగిన సింగిల్స్ పోటీల్లో సింధు, లక్షసేన్ విజయం సాధించి ప్రిక్వార్టర్ ఫైనల్‌కు చేరుకున్నారు. మహిళల సింగిల్స్‌లో సింధు ఎస్తోనియా షట్లర్ క్రిస్టినా కుబాను ఓడించింది. ఏకపక్షంగా సాగిన పోరులో సింధు 215, 2110 తేడాతో జయకేతనం ఎగుర వేసింది. ఆరంభం నుంచే సింధు ఆధిపత్యం చెలాయించింది. ప్రత్యర్థికి ఏమాత్రం అవకాశం ఇవ్వకుండా ఆడుతూ ముందుకు సాగింది. ఈ క్రమంలో అలవోకగా తొలి సెట్‌ను దక్కించుకుంది. రెండో గేమ్‌లో కూడా సింధుకు ఎదురు లేకుండా పోయింది. ఈసారి కూడా క్రిస్టినా కనీస పోటీ ఇవ్వలేక పోయింది. చివరి వరకు దూకుడును కనబరిచిన సింధు అలవోకగా సెట్‌తో పాటు మ్యాచ్‌ను గెలిచి ప్రిక్వార్టర్ ఫైనల్‌కు దూసుకెళ్లింది. మరోవైపు లక్షసేన్ కూడా ముందంజ వేశాడు. బుధవారం జరిగిన సింగిల్స్ పోరులోలక్షసేన్ 2118, 2112 తేడాతో ప్రపంచ నాలుగో ర్యాంక్ ఆగాడు జొనాథన్ క్రిస్టి (ఇండోనేషియా)పై సంచలన విజయం సాధించాడు. తొలి గేమ్‌లో పోరు ఆసక్తికరంగా సాగింది. ఇటు సేన్ అటు జొనాథన్ ప్రతి పాయింట్ కోసం సర్వం ఒడ్డారు. సేన్ 28తో వెనుకబడి పోయాడు. అయినా ఒత్తిడికి గురికాకుండా ముందుకు సాగాడు. ప్రిక్వార్టర్ ఫైనల్ బెర్త్‌ను సొంతం చేసుకున్నాడు.

## ప్రిక్వార్టర్ ఫైనల్‌లో శ్రీజా ఆకుల



**పారిస్:** ఫ్రాన్స్ వేదికగా జరుగుతున్న ఒలింపిక్స్‌లో తెలుగుతేజం శ్రీజా ఆకుల పెను సంచలనం సృష్టించింది. బుధవారం జరిగిన మహిళల సింగిల్స్ టీటీ పోటీల్లో శ్రీజా 42 తేడాతో సింగపూర్‌కు చెందిన జియాన్ జెంగ్‌ను ఓడించింది. ఈ క్రమంలో ఒలింపిక్స్‌లో ప్రిక్వార్టర్ ఫైనల్ చేరిన రెండో భారత మహిళా క్రీడాకారిణిగా నిలిచింది. ఇంతకుముందు మరో స్టార్ మానిక బాత్రా కూడా పారిస్ క్రీడల్లో ప్రిక్వార్టర్ ఫైనల్‌కు చేరిన సంగతి తెలిసిందే. ఇక జెంగ్‌తో ఆసక్తికరంగా సాగిన పోరులో శ్రీజా 911, 1210, 114, 115, 1012, 1210 తేడాతో జయకేతనం ఎగుర వేసింది. ఆరంభం నుంచే పోరు నువ్వానేనా అన్నట్టు సాగింది. అయితే చివరి వరకు ఆధిక్యాన్ని కాపాడుకోవడంలో సఫలమైన మ్యాచ్‌ను సొంతం చేసుకుని ముందంజ వేసింది.



## ముచ్చర్లలో స్పోర్ట్స్ యూనివర్సిటీ

- క్రీడల్లో మన సత్తా చాటేలా అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన స్టేడియం
- యువతకు సరైన నైపుణ్యం లేకనే వెనుకబాటు
- నిఖత్‌కు డీఎస్పీ స్థాయి ఉద్యోగం.. సిరాజ్‌కు సముచిత స్థానం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ స్పోర్ట్స్, ప్రజానావ:** రంగారెడ్డి జిల్లా ముచ్చెర్లలో గోల్ఫ్ కోర్సుతో పాటు స్పోర్ట్ యూనివర్సిటీని ఏర్పాటు చేయబోతున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం అసెంబ్లీ వేదికగా ప్రకటించారు. యువకులకు సరైన క్రీడా నైపుణ్యం లేకపోవడంతోనే ఆటల్లో రాణించలేక పోతున్నారని, చాలామంది యువకులు డ్రగ్స్‌కు అడిక్ట్ అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. క్రీడల్లో మన సత్తా చాటేలా స్పోర్ట్ యూనివర్సిటీని నిర్మిస్తామని, బీసీసీఐతో మాట్లాడి అక్కడే ఓ అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన స్టేడియం నిర్మించనున్నట్లు ప్రకటించారు. గత ప్రభుత్వ క్రీడాకారులను విస్మరించిందని, నిజామాబాద్ బిడ్డ నిఖత్ జరీన్‌కు ఉద్యోగం ఇవ్వలేదని గుర్తుచేశారు. తాము ఆమెకు డీఎస్పీ స్థాయి ఉద్యోగం ఇవ్వబోతున్నట్టు చెప్పారు. నిఖత్‌తో పాటు భారత్‌కు వరల్డ్ కప్ తేవడంలో భాగస్వామి అయిన క్రికెటర్ మహ్మద్ సిరాజ్‌కు సముచిత స్థానం కల్పిస్తామని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.



### సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు

**హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్ మోహన్‌రావు**

రాష్ట్రంలో యువతను క్రీడల వైపు ప్రోత్సహించే విధంగా, ఉత్తమ క్రీడాకారులను తీర్చిద్దిదే క్రమంలో భాగంగా ముచ్చెర్లలో స్పోర్ట్స్ హబ్, అంతర్జాతీయ ప్రమాణాలతో స్టేడియం నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుంటుందని అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించడం హర్షణీయమని హెచ్‌సీఏ అధ్యక్షుడు అరిశనపల్లి జగన్ మోహన్ రావు అన్నారు. ఇటీవల హెచ్‌సీఏ చేసిన విజ్ఞప్తిని గౌరవించి వంద ఎకరాల్లో అంతర్జాతీయ క్రికెట్ మైదానాన్ని నిర్మిస్తామని, జిల్లాల్లోనూ క్రికెట్ మైదానాలను నిర్మిస్తామని తెలిపినందుకు రాష్ట్రంలోని క్రికెట్ అభిమానుల తరఫున ముఖ్యమంత్రికి జగన్ మోహన్ రావు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



## దీపిక ముందంజ..

**పారిస్:** మహిళల వ్యక్తిగత ఆర్చరీ విభాగంలో భారత స్టార్ క్రీడాకారిణి దీపిక కుమారి ప్రిక్వార్టర్ ఫైనల్‌కు చేరుకుంది. మంగళవారం ఎస్తోనియా ఆర్చర్ రీనాతో జరిగిన ఉత్కంఠభరిత పోరులో దీపిక 6–5 తేడాతో జయకేతనం ఎగుర వేసింది. ఆరంభం నుంచే పోరు ఆసక్తికరంగా సాగింది. ప్రతికూల వాతావరణంలో విజయం కోసం ఇద్దరు తీవ్రంగా శ్రమించారు. ఇటు దీపిక అటు రీనా కూడా సర్వం ఒడ్డారు. దీంతో మ్యాచ్‌లో ఉత్కంఠ తప్పలేదు. అయితే తీవ్ర ఒత్తిడిలోనూ దీపిక అద్భుత ఆటను కనబరిచింది. ప్రత్యర్థి సవాల్ దీటుగా ఎదుర్కొంటూ ముందుకు సాగింది. ఇదే క్రమంలో మ్యాచ్‌ను సొంతం చేసుకుంది. ఇక రౌండ్ 32 మ్యాచ్‌లో దీపిక అలవోక విజయం సాధించింది. క్వింటీ రోఫెన్ (నెదర్లాండ్స్)తో జరిగిన పోరులో దీపిక కుమారి 6–2తో సునాయాస విజయం అందుకుంది. కాగా, షూటింగ్‌లో భారత్‌కు నిరాశ మిగిలింది. బుధవారం జరిగిన మహిళల ట్రాప్ క్వాలిఫికేషన్ పోటీల్లో భారత షూటర్లు పేలవమైన ప్రదర్శనతో నిరాశ పరిచారు. రాజేశ్వరి కుమారి 22వ, శ్రేయ సింగ్ 23వ స్థానంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ఈక్వెస్ట్రియన్‌లో అనూష్ అగర్వాల్ కూడా నిరాశే మిగిల్చాడు. వ్యక్తిగత డ్రెసెజ్ గ్రౌండ్ ప్రీ విభాగంలో తొమ్మిదో స్థానంలో నిలిచి పోటీల నుంచి ఎలిమినేట్ అయ్యాడు.

# పతకానికి అడుగు దూరంలో..

## క్వార్టర్ ఫైనల్‌లో యువ బాక్సర్ లవ్లీనా బోర్గోహెయిన్



**పారిస్:** ఒలింపిక్స్‌లో రెండో పతకానికి భారత యువ బాక్సర్ లవ్లీనా బోర్గోహెయిన్ ఒక విజయం దూరంలో నిలిచింది. టోక్యో ఒలింపిక్స్‌లో లవ్లీనా కాంస్య పతకం సాధించిన సంగతి తెలిసిందే. తాజాగా పారిస్ గేమ్స్‌లో లవ్లీనా మహిళల 75 కిలోల విభాగంలో క్వార్టర్ ఫైనల్‌కు దూసుకెళ్లింది. బుధవారం జరిగిన ప్రిక్వార్టర్ ఫైనల్లో లవ్లీనా 50 తేడాతో నార్వేకు చెందిన సునీవాను ఓడించింది. ఆగస్టు 4న జరిగే క్వార్టర్ ఫైనల్లో చైనా బాక్సర్ లి కియాన్‌తో లవ్లీనా తలపడుతుంది. ఈ మ్యాచ్‌లో గెలిస్తే లవ్లీనాకు కాస్యం పతకం ఖాయమవుతోంది. ఇక సునీవాతో జరిగిన పోరులో లవ్లీనా పూర్తి ఆధిపత్యం చెలాయించింది. ప్రత్యర్థికి ఏమాత్రం అవకాశం ఇవ్వకుండా ఆడుతూ ముందుకు సాగింది. కళ్లు చెదిరే పంచ్‌లతో ప్రత్యర్థిని ఉక్కిరిబిక్కిరి చేసింది. అలవోక విజయంతో క్వార్టర్ ఫైనల్‌కు దూసుకెళ్లింది. ఇక టోక్యో ఒలింపిక్స్‌లో లవ్లీనా 69 కిలోల విభాగంలో కాంస్య పతకం గెలిచింది. ఈ ఒలింపిక్స్‌లో కూడా లవ్లీనాకు పతకం సాధించే అవకాశాలు మెరుగ్గా కనిపిస్తున్నాయి.

## ఫైనల్‌లో స్వప్నిల్



**పారిస్:** ఒలింపిక్స్ షూటింగ్ విభాగంలో భారత్‌కు మరో పతకం ఖాయమయ్యేలా కనిపిస్తోంది. పురుషుల 50 మీటర్ల 3 పొజిషన్ విభాగం పోటీల్లో భారత షూటర్ స్వప్నిల్ కుశాలె ఫైనల్స్‌కు అర్హత సాధించాడు. దీంతో షూటింగ్‌లో మరో పతకంపై ఆశలు చిగురించాయి. బుధవారం జరిగిన క్వాలిఫికేషన్ రౌండ్‌లో స్వప్నిల్ ఏడో స్థానంలో నిలిచి ఫైనల్లో ప్రవేశించాడు. ఇదే సమయంలో ఈ విభాగంలో ఫైనల్‌కు చేరిన తొలి భారత షూటర్‌గా రికార్డు నెలకొల్పాడు. ఫైనల్ పోరు గురువారం మధ్యాహ్నం జరుగనుంది. క్వాలిఫికేషన్ రౌండ్‌లో స్వప్నిల్ అసాధారణ ఆటతో అలరించాడు. అద్భుత ప్రతిభను కనబరిచిన స్వప్నిల్ ఫైనల్‌కు దూసుకెళ్లాడు. స్వప్నిల్ మహారాష్ట్రలోని కొల్హాపూర్ సమీపంలోని కంబల్వాడి గ్రామంలో సాధారణ మధ్యతరగతి కుటుంబంలో జన్మించాడు. 2015 నుంచి సెంట్రల్ రైల్వేలో టికెట్ కలెక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నాడు. కెరీర్ ఆరంభించిన 12 ఏళ్ల తర్వాతి స్వప్నిల్‌కు ఒలింపిక్స్‌లో పాల్గొనే అవకాశం దక్కింది. కాగా, స్వప్నిల్ భారత క్రికెట్ దిగ్గజం మహేంద్ర సింగ్‌ని చూసి ప్రేరణ పొందాడు.

Printed, Published and Owned by Adula Thirupathi, Printed at Ramani Web Offset Printers, H.No 8-82/11/1, Auto Nagar, Bommakal Road, Village, mdl & Dist : Karimnagar 505001,Telangana State, Published from 2-5-23, Mudhiraj street, Vemulawada Town, mandal, Siricilla Dist, (Karimnagar Dist) 505302,Telangana State. **Editor: Adula Thirupathi.** Email: prajanaava@gmail.com. Phone No: 99484 33277. RNI NO: TELTEL/2023/87657